


దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 సంచిక : 84 ది.5-6-2024 విజయవాడ బుధవారం పేజీలు : 8 వెల : రూ.3/-


## సీఎం పదవికి రాజీనామా చేసిన జగన్మోహన్ రెడ్డి



**అమరావతి ,జూన్ 4 (వార్తాప్రభ) :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో సీఎం పదవికి జగన్ రాజీనామా చేశారు. జగన్ తన రాజీనామా లేఖను మంగళవారం సాయంత్రం ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు పంపించారు. ఏపీలో టీడీపీ కూటమి ప్రభంజనం సృష్టించడం తెలిసిందే. కూటమికి 165 సీట్లు రాగా, వైసీపీ 10 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడనుంది. ప్రమాణస్వీకారం, క్యాబినెట్ ఏర్పాటు తదితర అంశాలపై బుధవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వార్ వన్ సైడ్

## కూటమికే ప్రజాభిమానం..

- వైసీపీకి ఘోర పరాభవం..
- 8 జిల్లాల్లో టీడీపీ కూటమి క్లీన్‌స్వీప్..
- వైసీపీ అడ్రస్ గల్లంతు..

ఏపీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది.

–విజయవాడ, జూన్ 4 (వార్తాప్రభ) :







**జిల్లాలవారీగా..** శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొ ందాయి.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు.

**వైసీపీ ఎక్కడంటే..** ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందులలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలేరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళపల్లె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు.

## వారణాసి నుంచి వరుసగా మూడోసారి గెలిచిన ప్రధాని నరేంద్ర మోదీ

- కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై గెలుపు
- 1,52,513 ఓట్ల తేడాతో ఘన విజయం
- వారణాసి నుంచి మూడోసారి విజయం సాధించిన నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ,జూన్ 4 (వార్తాప్రభ) :** లోక్‌సభ ఎన్నికలు–2024 ఫలితాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై 1,52,513 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మోదీకి మొత్తం 6,12,970 ఓట్లు పడ్డాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ ఒకానొక దశలో గట్టి పోటీ ఇచ్చారు. ఇక బీఎస్పీ నుంచి అథర్ జమాల్ పోటీ చేశారు. తాజా గెలుపుతో వారణాసి నుంచి వరుసగా మూడోసారి మోదీ ఎంపీగా గెలిచారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆయన గెలిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో వారణాసిలో ఎస్పీ–బీఎస్పీ కూటమి అభ్యర్థిగా నిలిచిన ఎస్పీ అభ్యర్థిని షాలినీ యాదవ్‌ను 4,79,505 ఓట్ల తేడాతో మోదీ ఓడించిన విషయం తెలిసిందే.

## రెండుచోట్లా గెలిచిన రాహుల్ గాంధీ

- వయనాడ్‌లో సీపీఐ అభ్యర్థిపై 3.5 లక్షల మెజార్టీతో విజయం
- రాయ్‌బరేలీ నుంచి 3.7 లక్షల మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ నేత
- హసన్ నుంచి ఓడిపోయిన ప్రజ్వల్ రేవణ్ణ
- తిరువనంతపురంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ విజయం



**న్యూఢిల్లీ,జూన్ 4 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తాను పోటీ చేసిన రెండు స్థానాలలో విజయం సాధించారు. కేరళలోని వయనాడ్ నుంచి రెండోసారి గెలిచారు. సమీప సీపీఐ అభ్యర్థి యానీ రాజాపై 3.5 లక్షల మెజార్టీతో గెలుపొందారు. ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి 3.7 లక్షల మెజార్టీతో గెలిచారు. ఇక కర్ణాటకలోని హసన్ నుంచి ఎన్డీయే కూటమి అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణ ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ ఎం అయ్యర్ చేతిలో 43వేల మెజార్టీతో ఓడిపోయారు. తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి బీజేపీ అభ్యర్థి అన్నామలై రెండో స్థానంలో కొనసాగుతున్నారు. తిరువనంతపురంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ విజయం సాధించారు. ఇక్కడి నుంచి శశిథరూర్ వరుసగా నాలుగోసారి గెలిచారు.


## కుప్పంలో చంద్రబాబు ఘన విజయం

- చంద్రబాబు వరుసగా ఎనిమిదో పర్యాయం విజయం
- వైసీపీ అభ్యర్థి భరత్ పై చంద్రబాబు నాయుడు గెలుపు
- 1989 నుంచి చంద్రబాబుకు కంచుకోటగా కుప్పం



**గుంటూరు,,జూన్ 4 (వార్తాప్రభ) :** టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో ఘన విజయం సాధించారు. తన సమీప వైసీపీ ప్రత్యర్థి కేఆర్ జే భరత్ పై చంద్రబాబు 47,340 ఓట్ల తేడాతో గెలుపొందారు. మొత్తం 18 రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి చంద్రబాబుకు 1,20,926 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి భరత్ కు 73,585 ఓట్లు వచ్చాయి. టీడీపీ అధినేత చంద్రబాబుకు కుప్పం కంచుకోటగా ఉంది. ఆయన 1989 నుంచి ఇక్కడ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఏడు పర్యాయాలు నెగ్గిన చంద్రబాబు వరుసగా ఎనిమిదోసారి కూడా విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. గతంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఓటమి తర్వాత చంద్రబాబు కుప్పం నియోజకవర్గానికి మారారు. అప్పటి నుంచి ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు



**గుంటూరు,,జూన్ 4 (వార్తాప్రభ) :** ఫలితాల అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు. ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.

## మంగళగిరి లో నారా లోకేశ్ విజయం..

**మంగళగిరి,జూన్ 4 (వార్తాప్రభ) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసిన నారా లోకేష్ ఆ సమయంలో ఓటమి పాలయ్యారు. ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే వెదుక్కోవాలన్నట్టుగా ఈసారి మంగళగిరి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. గత ఐదేళ్లుగా నారా లోకేష్ ఎన్నో రకాల విమర్శలను ఎదుర్కొంటూ వస్తున్నారు. మంగళగిరిలో ఓటమి పాలయ్యారంటూ వైసీపీ నేతలు ఆయనను ఎన్నో విధాలుగా అవమానించారు. వాటన్నింటికీ నారా లోకేష్ తన విజయంతో సమాధానం చెప్పారు. తానేమీ తన కంచుకోట నుంచి పోటీ చేయడం లేదని.. టీడీపీ వీక్‌గా ఉన్న స్థానం నుంచి పోటీ చేశానని.. తిరిగి అదే స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధిస్తానని లోకేష్ పలుమార్లు చెప్పారు.

## పొలిటికల్ 'పవర్'స్టార్

- ఇదీ జనసేనాని పోరాట ప్రయాణం



**విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** "కొన్నిసార్లు రావడం లేటు అవ్వొచ్చేమో గానీ, రావడం మాత్రం పక్కా" పవన్ కల్యాణ్ పలికిన సంభాషణే ఇది. ఆయన రాజకీయాల్లో త్వరగానే వచ్చారు. కానీ, అధ్యక్షా అని పిలవడానికి పదేళ్ల రాజకీయ క్షేత్రంలో యుద్ధమే చేశారు. ఆయన శక్తి, సామర్థ్యం ఏంటో ప్రత్యర్థులకు తెలుసు. అందుకే పేదలకు నీడలా నిలబడదామనుకున్న చెట్టులాంటి పవన్‌ను పడగొట్టాలనుకున్నారు. వ్యక్తిగత విమర్శలతో ఆయన హృదయాన్ని ముక్కలుగా కోయాలనుకున్నారు. దత్తపుత్రుడనే మాటలతో దాడి చేశారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకూ ప్రతిఒక్కరూ మేకుల్లాంటి మాటలతో మానసికంగా కుంగదీయాలనుకున్నారు. కానీ పవన్ ఉక్కు సంకల్పం ముందు అవన్నీ ముక్కలయ్యాయి. జనమే ప్రభంజనమై ఆయన్ను గెలిపించారు. రాజకీయ క్షేత్రంలో ఒక్కడిగా అడుగుపెట్టిన పవన్.. ప్రజాభిమానంతో నేటి ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై సరికొత్త చరిత్ర లిఖించడానికి ముందడుగు వేయబోతున్నారు. పదేళ్లు పదవి, అధికారం వంటివి లేకుండా 'అజ్ఞాతవాసం'లాంటి జీవితం సాగించిన పవన్ ఇప్పుడు అధ్యక్షా అంటూ అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతున్నారు.

**విలాస జీవితం వదిలి :** సూట్ కేసులతో డబ్బులు పట్టుకొని ఇంటిముందు నిలబడే నిర్మాతలు..విలాసవంతమైన జీవితం..ఫారిన్ ట్రిప్పులు..ఇవేవీ పవన్‌కల్యాణ్‌కు సంతృప్తినివ్వలేదు. ఎక్కడికి వెళ్లినా, ఏ సినిమా చేస్తున్నా ఒకటే ఆలోచన. 'తనని ఆరాధించే, అభిమానించే వారి కోసం ఏదైనా చేయాలి'. అందుకు ప్రజాక్షేత్రమే తనకు సరైన వేదిక అని భావించారు. రాజకీయాల్లోకి ప్రవేశించడమంటే పులి మీద స్వారీ. దాన్ని చాలా దగ్గరినుంచి చూశాడు. తనది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని తెలుసు. నేరుగా రాజకీయ రణక్షేత్రంలో దిగితే ఏ జరుగుతుందో కూడా తెలుసు. అందుకే అప్పుడే ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్‌కు అనుభవజ్ఞుడైన పాలకుడు కావాలనే ఉద్దేశంతో తెదేపా అధినేత చంద్రబాబుకు మద్దతు తెలిపాడు. ఎన్డీయేతో మైత్రీని కొనసాగించారు.

**రెండు స్థానాల్లోనూ ఓడిపోయి :** ఐదేళ్లు గిర్రున తిరిగాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. 2014లో తెదేపాకు మద్దతు పలికిన పవన్‌కల్యాణ్ 2019కి వచ్చేసరికి సైద్ధాంతిక విభేదాలతో టీడీపీకి దూరం జరిగారు. ఆ ఎన్నికల్లో వామపక్షాలు, బీఎస్పీతో కలిసి పోరాటానికి దిగారు. తాను ఢీకొనేది రెండు (టీడీపీ , వైసీపీ ) బలమైన శక్తులని

- 2లో

## ప్రజల తీర్పును గౌరవిస్తాం...
## ధైర్యంగా ముందడుగు వేస్తాం

- ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యాన్ని కలిగించాయి
- మంచి చేసినా ప్రజలు ఓడించారు
- కూటమి నేతలకు అభినందనలు
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** ఫలితాలు ఆశ్చర్యాన్ని కలిగించాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈసారి ఎన్నికల ఫలితాలు తమను ఆశ్చర్యానికి గురిచేశాయని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఘోర ఫలితాలను చవిచూసిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇలాంటి ఫలితాలను ఊహించలేదన్నారు. అక్క చెల్లెమ్మల ఓట్లు ఎటు పోయాయో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న అవ్వా తాతల ఓట్లు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. 'ఎన్నో పథకాలతో ప్రజలకు అండగా ఉన్నాం. పథకాలు అందుకున్న వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. ప్రజలకు మంచి చేసినా ఓటమి పాలయ్యాం. 54 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం చేశాం. రైతన్నలను అన్ని రకాలుగా ఆదుకున్నాం. అరకోటి రైతన్న ప్రేమ ఏమైందో అర్థం కావడం లేదు. డ్వాక్రా మహిళలు, ఆటో డ్రైవర్లు, గీత కార్మికులు, మత్స్యకారులకు అండగా ఉన్నాం. ఇన్ని కోట్ల మందికి ఎంతో మేలు చేసినా ఓడిపోయాం. మ్యానిఫెస్టో హామీలను 99 శాతం అమలుచేశాం. పేద పిల్లల చదువుల కోసం ఎంతో సాయం చేశాం. గ్రామాల్లో ఎన్నడూ చూడని సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేశాం. అయినా, ప్రజల తీర్పును తాము తీసుకుంటాం. మంచి చేయడానికి ఎప్పుడూ ముందుంటాం. పేదవాడికి అండగా ఉంటూ గళం విప్పుతాం. కూటమిలోని బీజేపీ , చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు అభినందనలు. ఎన్ని చేసినా మా ఓటు బ్యాంకును 40 శాతానికి తగ్గించలేకపోయారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని ముందుకుసాగుతామని జగన్ వ్యాఖ్యానించారు. ప్రజలు బాగుండాలని మంచి చేశాం. మంచి చేసినా

- 2లో


విజయోత్సవ శుభాకాంక్షలతో....



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో
మైలవరం నియోజకవర్గం నుంచి
తెలుగు దేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా
పోటీ చేసి మైలవరం చరిత్రలోనే
అఖండ మెజారిటీతో గెలుపొందిన
శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారికి
నా హృదయ పూర్వక శుభాకాంక్షలు...
అలాగే ... టీడిపి కూటమి అభ్యర్థి
వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం
కృషి చేసిన టీడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు,
కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు...



శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారు
మైలవరం నియోజకవర్గం,
శాసన సభ్యులు

మీ...

శ్రీ గరిమెళ్ళ గోపాలరావు గారు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
కవులూరు. జి. కొండూరు (మండలం)
ఎన్.టి.ఆర్ జిల్లా.



## వార్తాప్రభ - పంచాంగం

**బుధవారము 5-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

వైశాఖ మాసం

కృష్ణ పక్షము, వసంతఋుతువు

**బుధవారము, జూన్ 5, 2024**

**రాహుకాలం** - 12:15 నుండి 13:53 వరకు

**యమగండం** - 07:19 నుండి 08:58 వరకు

**అమృత ఘడియలు** - 19:00 నుండి 20:31 వరకు

**దుర్ముహుర్తం** - 11:36 నుండి 12:28 వరకు

**తిథి** - చతుర్దశి 19:55 వరకు

**నక్షత్రం** - కృత్తిక 21:16 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు భరణి నక్షత్రం ప్రభావం, హనుమంతున ప్రత్యేక అనుగ్రహం వల్ల కొన్ని రాశుల వారు విపరీతమైన ప్రయోజనాలు పొందనున్నారు. మరికొన్ని రాశుల వారికి ప్రతికూల ఫలితాలు రానున్నాయి.

**మేష రాశి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు తమ పనిని చాలా జాగ్రత్తగా చేయాలి. ఈరోజు వ్యాపారులు చాలా బిజీగా ఉంటారు. మీ సోమరితనాన్ని విడిచిపెట్టి ముందుకు సాగినప్పుడే ఇది సాధ్యమవుతుంది. కొన్ని ముఖ్యమైన పనుల్లో మంచి అవకాశం లభిస్తుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆనందం, శ్రేయస్సు లభిస్తాయి. మీ కుటుంబంలో కొనసాగుతున్న తగాదాల నుండి ఉపశమనం పొందుతారు. కుటుంబ సభ్యుల పదవీ విరమణ కారణంగా ఆశ్చర్యకరమైన పార్టీని నిర్వహించొచ్చు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగులు కార్యాలయంలో మధురమైన మాటలతో ప్రజలను తమ వైపు ఆకర్షించడంలో విజయం సాధిస్తారు. మీరు తొందరపడి ఎటువంటి నిర్ణయం తీసుకోకూడదు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ఖరీదైన రోజు. ఈరోజు మీకు మతపరమైన కార్యక్రమాలపై మీ ఆసక్తి పెరుగుతుంది. మీరు ఏ పనిలోనైనా విజ్ఞత చూపుతూ ముందుకు సాగుతారు. మీరు ఈరోజు ఎవరైనా మాటలను నమ్మే ముందు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సంపద పెరుగుతుంది. మీ ఆర్థిక పరిస్థితి గురించి ఆందోళన చెందుతుంటే ఈరోజు ఉపశమనం లభిస్తుంది. మీ కుటుంబంలో కొన్ని శుభ సంఘటనల కారణంగా, సభ్యులందరూ ఈరోజు చాలా బిజీగా ఉంటారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో కీర్తి, ప్రతిష్టలు పెరుగుతాయి. మీకు అధికారుల నుండి పూర్తి మద్దతు లభిస్తుంది. మీ జీవిత భాగస్వామి నుండి పూర్తి మద్దతు, సాంగత్యాన్ని పొందుతున్నారు. మీలో పరస్పర సహకార భావన ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటారు. సమాజంలో మీకు గౌరవ, మర్యాదలు పెరుగుతాయి. చదువు, ఆధ్యాత్మికతపై మీ ఆసక్తి కూడా పెరుగుతుంది. మీ దృష్టి ఏదైనా పెద్ద లక్ష్యంపై కేంద్రీకరించబడుతుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఊహించని విధంగా లాభాలొచ్చే అవకాశాలున్నాయి. మీరు మంచి ఆలోచన నుంచి ప్రయోజనాన్ని పొందుతారు. మీరు ప్రజల ఆలోచనలను తెలుసుకోవాలి. మీ ఆలోచనలను ఎవరికీ చెప్పకూడదు. మీ జూనియర్లు మిమ్మల్ని వేధించడానికి ప్రయత్నించొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సంతోషకరంగా ఉంటుంది. ఈరోజు మీరు భాగస్వామ్యంతో ఏదైనా పని చేయడం మంచిది. మీ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తారు. ఈ కారణంగా ప్రజలు మిమ్మల్ని ప్రశంసించడం కూడా కనిపిస్తుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీ పనిలో నియమాలకు పూర్తి శ్రద్ధ వహించాలి. లేకుంటే సమస్యలు తలెత్తొచ్చు. మీకు ఏదైనా విషయంలో సలహా కావాలంటే అనుభవజ్ఞులైన వారి నుండి తీసుకుంటే మంచిది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ధైర్యం పెరుగుతుంది. వ్యాపారంలో మంచి లాభాలు పొందడం వలన మీ ఆర్థిక స్థితి బలపడుతుంది. ప్రయాణంలో మీరు కొన్ని ముఖ్యమైన సమాచారాన్ని పొందొచ్చు. సీనియర్ సభ్యుల మాటలను జాగ్రత్తగా విని వాటిని అమలు పరచాలి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈరోజు వ్యాపారులకు మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. మీ ప్రాపంచిక సుఖాలను అనుభవించే మార్గాలు కూడా పెరుగుతాయి. ఈరోజు కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరగడం వల్ల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.

# మా భవిష్యత్తుకు గ్యారంటీ మన సీఎం చంద్రబాబు ష్యూరిటీ - చైల్డ్ లీడర్ నిహాన్



**విస్సన్నపేట,జూన్ 4 (వార్తాప్రభ) :** నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా తొమ్మిదవ తేదీన ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో తాను సైతం పాల్గొంటానని జిల్లా టిడిపి నాయకులు ఎన్ టి వెంకటేశ్వరరావు మనవడు చైల్డ్ లీడర్ నిహాన్ కోరినట్లు చెప్పారు. ఎన్నికల క్యాంపెనింగ్ లో భాగంగా తాతకుంట్ల గ్రామంలో తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని( చిన్ని) శివనాద్ ల విజయానికి తమ కుమారుడు కూడా తమతో ఈవీఎం అవగాహన ప్రచారం నిర్వహించినట్లు చైతన్య ఆర్థోకేర్ అధినేత డాక్టర్ చైతన్య కోడలు సౌమ్య దంపతులు తెలిపారు. టిడిపి పార్టీ గెలుపుకు ఓటు వేసి తమ ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశీస్సులు అందించిన ఆంజనేయునికి బిజెపి నేత పెనుగొండ ప్రత్యేక పూజలు



**విస్సన్నపేట,జూన్ 4 (వార్తాప్రభ) :** భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షా ల నాయకత్వంలో ఎన్డీఏ విజయం సాధించడంతో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు తిరువూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన అధినేతల సహాయ సహకారాలతో అటు కేంద్రంలోను రాష్ట్రంలోనూ ప్రజలకు సేవలు అందించేందుకు ఏపీ ముఖ్యమంత్రి హెూదాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విజన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తిరువూరు నియోజకవర్గ టిడిపి శాసనసభ్యునిగా ప్రజల ఆశీస్సులతో ఎన్నికైన కొలికపూడి శ్రీనివాసరావుకు బిజెపి పార్టీ తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల తీర్పును గౌరవిస్తాం... ధైర్యంగా ముందడుగు వేస్తాం

● మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

ఓటమిపాలయ్యాం. ఇలాంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదు. మహిళలకు సంక్షేమ ఫలాలు అందించాం. వారి ఓట్లు ఏమయ్యాయో తెలియడం లేదు. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యం కలిగించాయి. చాలానే చేశాం. 53 లక్షల మంది తల్లులకు మంచి చేశాం. అక్క చెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 26 లక్షల మంది అవ్వాతాతలు, వృద్ధులు, వికలాంగులకు గతంలో ఎప్పుడూ జరగని విధంగా మంచి చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇస్తే చాలీచాలని పెన్షన్ నుంచి ఎంతో మంచి చేస్తూ అడుగులు వేశాం. అవ్వాతాతల ప్రేమ ఏమైందో తెలియదు?. కోటి ఐదు లక్షల మంది అక్కా చెల్లెమ్మలకు మంచి చేశాం. వాళ్ల కష్టాల్ని మా కష్టాలుగా భావించాం. ఎన్నో మార్పులు తెచ్చాం. అక్కా చెల్లెమ్మలకు అండగా నిలిచాం. చదువుల్లో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకొచ్చాం. ఆ పిల్లలు, ఆ తల్లుల అభిమానం ఏమైందో తెలియదు?. రైతన్నలకు ఎంతగానో తోడుగా నిలిచాం. అన్నదాతలకు రైతు భరోసా అందించాం. అర కోటి మంది రైతుల ప్రేమ ఏమైందో తెలియదు?. పేదవాళ్లకు తోడుగా ఉన్నాం. ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లకు అండగా ఉన్నాం. వాళ్లకు వాహనమిత్ర ఇచ్చాం. మత్స్యకార భరోసా, నేతన్న చేయూత అందించాం. రాష్ట్రంలో కోట్ల మందికి మంచి చేశాం. మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీతలా భావించాం. జగన్ తీర్పును గౌరవిస్తాం. అన్ని వ్యవస్థల్లో మార్పులు తీసుకొచ్చాం. పేదలకు సంక్షేమ పథకాలు అందించాం. గతంలో ఎప్పుడూ జరగనంత మంచి చేశాం. ప్రజల తీర్పును గౌరవిస్తాం. ధైర్యంగా ముందడుగు వేస్తామన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# పాలిటికల్ 'పవర్'స్టార్

(మొదటిపేజీ తరువాయి)

తెలుసు. కానీ, కార్యదీక్షతో ముందుకు కదిలా రు. ఫలితం ఒకే ఒక్క స్థానంలో గెలుపు. తాను పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ ఓటమి. మరో రాజకీయ నాయకుడైతే నెమ్మదిగా పార్టీని వదిలించుకునేందుకు చూసేవాడు. కానీ అక్కడున్నది పవన్ కల్యాణ్. తనతో పాటు, పార్టీ శ్రేణులు మనోధైర్యం కోల్పోకుండా చేశారు. గెలిచిన ఆ ఒక్క అభ్యర్థి పార్టీని వీడినా పెద్దగా విమర్శలు చేసింది కూడా లేదు. ఓటమిని దిగమింగి ఓర్పుగా ముందుకు కదిలారు.

**పదేళ్లు మొక్కవోని దీక్షతో :** సాధారణంగా ఎన్నికల్లో ఓడిపోతే ఏ రాజకీయ నాయకుడికైనా ఒకవిధమైన నిర్లిప్తత ఆవరిస్తుంది. కానీ, జనసైనికులు నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండేలా పవన్ సన్నద్ధం చేశారు. ప్రజాభీష్టం మేరకు భారీ మెజార్టీతో గెలిచిన వైకాపాపై వెంటనే దుమ్మెత్తిపోయడం సరికాదన్న రాజకీయ విజ్ఞతను ప్రదర్శిస్తూ దాదాపు ఏడాది పాటు పెద్దగా విమర్శల జోలికి పోలేదు. నెమ్మదిగా అధికారం మత్తు తలకెక్కిన వైసీపీ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం మొదలుపెట్టింది. ప్రశ్నించిన జన సైనికులపై దాడులకు తెగబడింది. దీంతో జనసేనాని స్వయంగా రంగంలోకి దిగి వైసీపీ ప్రభుత్వ దమనకాండను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం మొదలుపెట్టారు. పార్టీ నడపాలంటే డబ్బులు కావాలి. అందుకోసం తాను వద్దనుకున్న సినిమాలను మళ్లీ చేశారు. ఆయన సినిమాలకు ఏపీ ప్రభుత్వం సృష్టించిన అడ్డంకులు అన్నీఇన్నీ కావు. వాటిని కాచుకుని నిలబడ్డారు. సామాన్యుల్లో అసామాన్యుడిగా దూసుకెళ్లారు. 'సీఎం.. సీఎం' అని అభిమానులంటే 'ముందు నన్ను గెలిపించండి.' అంటూ వినమ్రంగా అడగగలిగిన రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది పవన్‌కల్యాణ్. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తే తన పార్టీ ఫండ్‌తో ఆ కుటుంబాలకు ఆర్థికసాయం చేసి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు.

**టీడీపీకి అండగా నిలిచి :** కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్నవాడే నిజమైన స్నేహితుడు. ఆ స్నేహ ధర్మం పాటించిన వ్యక్తి పవన్‌కల్యాణ్. టీడీపీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసిన సమయంలో తాను ఉన్నానంటూ వచ్చి నిలబడ్డారు. తీవ్ర నిరాశలో ఉన్న టీడీపీ శ్రేణులకు మనోస్థైర్యాన్ని ఇచ్చారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు వెళ్లి మరీ టీడీపీకి మద్దతు పలికారు. చంద్రబాబు, టీడీపీని నిర్వీర్యం చేసేందుకు జగన్ చేసిన ముప్పేటదాడిని అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించారు.

**ముఖ్యమంత్రి..మంత్రులూ మూకుమ్మడి దాడి చేసినా :** ఒక వ్యక్తిని నేరుగా ఎదుర్కొనే ధైర్యం, దమ్ము లేనప్పుడు ప్రత్యర్థులు చేసే నీచమైన పని.. వ్యక్తిగత విమర్శలు చేసి మానసికంగా కుంగదీయడం. వైకాపాలో ఇలాంటి గురివింద గింజలు చాలానే ఉన్నాయి. అవన్నీ వంతుల వారీగా పవన్‌ను అనరాని మాటలు అన్నాయి. తెదేపాకు మద్దతుగా నిలిచిన తర్వాత ఆ విమర్శలు తారస్థాయికి చేరాయి. రాజకీయంగా, పార్టీ సిద్ధాంతాల పరంగా విమర్శలు చేయడం ఏమాత్రం తప్పు లేదు. కానీ, వ్యక్తిగత విషయాలను ఎత్తి చూపుతూ వైకాపా నాయకులు చేసినన్ని నీచ రాజకీయ విమర్శలు దేశంలో ఏ పార్టీ చేయలేదనడంలో ఎలాంటి సందేహం లేదు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి కూడా బహిరంగ సభల్లో వ్యక్తిగత దూషణలు చేయడం బహుశా ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. వైసీపీ నాయకులు కయ్యానికి ఎంతలా కాలు దువ్వినా పవన్ మనోస్థైర్యాన్ని కోల్పోలేదు. తన శ్రేణులను కోల్పోనివ్వలేదు.

**కూటమికి బాటలు వేసి :** ఈ ఎన్నికల్లో టీడీపీ , జనసేన, బీజేపీ కలవడంలో పవన్‌కల్యాణ్‌ది కీలక పాత్ర. మొదటి నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపాతో కలిసి ఉంటూనే రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండాలంటే కలిసి పోటీ చేయాలంటూ అనేక వేదికలపై చెబుతూ తన పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం మొదలు పెట్టారు.

# నారా లోకేష్..అతడే ఓ సైన్యం

● తాత మహానాయకుడు ● తండ్రి దార్శనికుడు ● ఇరువురి పేరు నిలిపేలా..

● రాజకీయరంగంలో సంచలనాలు సృష్టిస్తోన్న తెలుగుదేశం యువతేజం నారా లోకేష్..

**మంగళగిరి,జూన్ 4 (వార్తాప్రభ) :** ఎండైనా, వానైనా, చలైనా, వడగాలైనా 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు యువగళం పాదయాత్రతో పల్లెపల్లెకూ చేరారు నారా లోకేష్. ప్రజల మనిషిగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు కర్త, కర్మ, క్రియ అన్నీ అయిన కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా కార్యకర్తల సంక్షేమ విభాగం బాధ్యతలు తీసుకుని నారా లోకేష్ తెలుగుదేశం పార్టీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికై, మంత్రి పదవి చేపట్టి మూడుశాఖలను ప్రగతిపథంలో పరుగులు పెట్టించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి 2019లో పోటీ చేసి 5 వేలు పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఓడిపోయినా నియోజకవర్గాన్ని వీడిపోలేదు..ఓడిన చోటే గెలవాలనే పట్టుదలతో పనిచేశారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలకు చేరువై సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ప్రజల హృదయాలే కాదు...నియోజకవర్గంలో కూడా అత్యధిక మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. సమాజమనే దేవాలయంలో ప్రజలని దేవుళ్లు అనే తాత నినాదం, నాన్న విధానం పుణికిపుచ్చుకున్న నారా లోకేష్ తెలుగుదేశం పార్టీని మరో 30 ఏళ్లపాటు తిరుగులేని ప్రజాశక్తిగా నడిపించగల దమ్ము ధైర్యం ఉన్న నేత అని నిరూపించుకున్నారు.



నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులకు 1983 జనవరి 23న జన్మించారు. నాన్నది నారా వారి పల్లె. అమ్మది నిమ్మకూరు. బాల్యమంతా హైదరాబాద్‌లోనే గడిచింది. భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్, విద్యాశ్రమ్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఇంటర్మీడియెట్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీ, హైదరాబాద్‌లో కంప్లీట్ అయ్యింది అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ చేశారు. అమెరికాలో కార్నెగీ మెలన్ వర్సిటీలో బీఎస్సీ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డిగ్రీ పొందారు.

# వైఎస్ జగన్ నాకు వ్యక్తిగత శత్రువు కాదు

● భవిష్యత్తులో వైసీపీకి ఇబ్బంది పెట్టే ప్రసక్తే లేదు ● ఇది ఎంతో చరిత్రాత్మకమైన రోజు అన్న జనసేనాని

● ఐదు కోట్ల మంది ప్రజల కోసం పనిచేస్తా ●ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

● జనసేన గెలుపు 5కోట్ల మంది ఆకాంక్షకు ప్రతిరూపం ●జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్

**గుంటూరు, జూన్ 4 (వార్తాప్రభ) :** జనసేన గెలవడం ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపమని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కార్యకర్తలనుద్దేశించి మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇది కక్ష సాధింపుల సమయం కాదని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాదులు వేసే సమయమని పార్టీ శ్రేణులకు చెప్పారు. ఏరు దాటాక తెప్ప తగలేసే రకం కాదని, ఉద్యోగులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు గుర్తున్నాయన్నారు. పోటీ చేసి గెలిచింది 21 సీట్లలో అయినా 175 సీట్లలో గెలిపిస్తే ఎంత బాధ్యత ఉంటుందో అంతే బాధ్యతగా పనిచేస్తామన్నారు. ప్రజలకు జవాబుదారీతనం చెప్పే ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుంది. జగన్‌తో నాకు వ్యక్తిగత కక్ష లేదు. కక్ష సాధింపు కోసం మనకి జనం అధికారం ఇవ్వలేదు. ఐదు కోట్ల ఆంధ్రులకు న్యాయం చేయాలి. నా జీవితం ఎప్పుడూ దెబ్బలు తినడమే. సినిమా పరంగా తొలిప్రేమ విజయం.. రాజకీయాల్లో ఈ విజయం. డబ్బు, పేరు కోసం నేను రాజకీయాల్లోకి రాలేదు. సగటు మనిషి కష్టం చూసి వచ్చా. 2019లో పోటీ చేసిన రెండు చోట్లా ఓడినప్పుడు నా పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. గెలుపోటములను సమానంగా తీసుకుంటున్నా. ఆకాశమంత విజయాన్నిచ్చిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నా. తెలుగుదేశం నేత వర్మకు ప్రత్యేక కృతజ్ఞతలు. పిఠాపురం ప్రజలు పవన్‌ను గెలిపించలేదు. రాష్ట్రంలో ఐదు కోట్ల మందిని గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని పవన్ స్పష్టం చేశారు.

# మైలవరంలో వెల్లి విరిసిన 'వసంతం'

● కృష్ణ ప్రసాద్ పై మరోసారి అభిమానం చాటుకున్న మైలవరం ప్రజానికం

● 42 వేలకి పైగా రికార్డ్ మెజారిటీ తో మైలవరం ఎమ్మెల్యేగా కృష్ణప్రసాద్ ఘనవిజయం

**మైలవరం,జూన్ 4 (వార్తాప్రభ) :** మైలవరం ప్రజల్లో వసంతం మరోసారి వెల్లి విరిసింది.సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పై మరోసారి తమ అభిమానాన్ని చాటుకు న్నారు.మైలవరం చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వసంత కృష్ణ ప్రసాద్ కు ఘన విజయాన్ని అందించారు.వసంత 42,829 ఓట్ల తేడాతో సమీప ప్రత్యర్థి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు పై ఘన విజయం సాధించారు.దీంతో వసంత కృష్ణ ప్రసాద్ వరుసగా రెండవసారి మైలవరం పీఠాన్ని దక్కించుకున్నారు.వసంత ఘన విజయంతో మైలవరం నియోజకవర్గం లో టీడీపీ కూటమి పార్టీ శ్రేణులు ఫుల్ జోష్ లో సంబరాలు చేసుకుంటున్నారు. మంగళవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో ఒకటి రెండు మినహా అన్ని రౌండ్లలోను వసంత కృష్ణ ప్రసాద్ కి మెజారిటీ ఓట్లు లభించాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీ లోకి వచ్చి పోటీ చేసినప్పటికీ మైలవరం ప్రజలకు వసంత పై ఉన్న అభిమానం చెక్కుచెదరలేదు అనటానికి కృష్ణ ప్రసాద్ కు వచ్చిన అఖండ మెజార్టీయే అందుకు నిదర్శనం.



# పులివెందులలో జగన్ విజయం : గతంతో పోలిస్తే తగ్గిన ఆధిక్యం



**కడప,జూన్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో అధికార వైసీపీకి దిమ్మ దిరిగే ఫలితాలు వచ్చాయి. అదేవిధంగా ఆ పార్టీ అధినేత, సీఎం జగన్ పులివెందులలో విజ యం సాధించినా ఈసారి మెజార్టీ తగ్గడం గమనార్హం. సమీప ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిపై జగన్ 61,176 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఆయన ఆధిక్యం ఈసారి 28 వేల ఓట్ల మేరకు తగ్గింది. వైసీపీ ప్రస్తుతం కేవలం నాలుగు స్థానాల్లో విజయం సాధించగా మరో ఐదింట్లో మాత్రమే ఆధిక్యంలో ఉంది. ఇలాగే కొనసాగితే ప్రతిపక్ష హెూదా దక్కడమూ కష్టమే.

# ప్రజల తీర్పుని శిరసావహిస్తాం : విజయసాయి రెడ్డి



**నెల్లూరు ,జూన్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయంపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రజలు కూటమికి అనుకూలంగా తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల తీర్పుని శిరసా వహించాల్సిందేనని, ఈ విధంగా నడుచుకోవడం రాజ్యాంగ బద్ధమైనదని ఆయన వ్యాఖ్యానించారు. వైఎస్సార్‌సీపీ ఎదుర్కొన్న ఓటమికి కారణాలను సమీక్షించుకోవాల్సి ఉందని, ఎక్కడ పొరపాటు జరిగింది? ఆ పొరపాట్లను ఎలా సరిదిద్దుకోవాలి? ప్రజలకు నచ్చనిది తాము ఏం చేశాం? తాము చేసిన పనులను ప్రజలు ఎందుకు ఆదరించలేదు? అనే విషయాలను కూలంకషంగా చర్చిస్తామని విజయసాయి రెడ్డి తెలిపారు. ప్రతి నియోజకవర్గ నాయకులు, నేతలు ప్రతి ఒక్కరితో సమీక్షలు నిర్వహించిన అనంతరం తమ పార్టీ అధ్యక్షుడు తదుపరి కార్యాచరణను చేపడతారని విజయసాయి రెడ్డి ప్రకటించారు.

# అసెంబ్లీకి ఓడించినా.. పార్లమెంట్‌కు పంపించారు

**హైదరాబాద్,జూన్ 4 (వార్తాప్రభ) :** ఓడలు బళ్లు అవుతాయి.. బళ్లు ఓడలవుతాయనే సామెత వీరికి సరిగ్గా సరిపోతోంది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైనా ఆర్నెల్లు తిరక్క ముందే లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి సత్తా చాటారు. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించిన ఈ నేతలను తిరస్కరించిన ప్రజలు ఏకంగా ఇప్పుడు పార్లమెంట్‌కు పంపించారు. వీరిలో ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు కాగా, మరో ఇద్దరికి ఎమ్మెల్యేలుగా అనుభవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దీటుగా ఎదుర్కొని విజయబావుటా ఎగురవేశారు. ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మాకు తోడు కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమని ఓటర్లకు వివరించగలిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దీటుగా ఎదుర్కోగలిగారు.

**పడి లేచిన కెరటం.. బండి సంజయ్..** పడి లేచిన కెరటంలా లోక్‌సభ ఎన్నికల్లో బండి సంజయ్ ఘన విజయం సాధించారు. రాజకీయంగా అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్న ఆయన.. నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి భారాస అభ్యర్థి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయినా, ఏమాత్రం పట్టు సడలకుండా నియోజక వర్గంలోనే ప్రజలకు అందుబాటులో ఉన్నారు. స్వల్ప కాలంలోనే తిరిగి పుంజుకొని లోక్‌సభ ఎన్నికల్లో 2.12లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో బండి సంజయ్ గెలుపొందారు.

**నిజామాబాద్‌లో పట్టు నిలుపుకొన్న అర్వింద్..** ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. రాజకీయ ప్రత్యర్థులపై తనదైన శైలిలో విరుచుకుపడే నేతగా గుర్తింపు ఉన్న ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం నుంచి పోటీ చేశారు.



# ఈటల గెలుపుతో బిజెపి నాయకుల సంబరాలు

**మల్కాజ్ గిరి, జూన్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** : ఎంపీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్భారీ మెజారిటీ తో ఘన విజయం సాధించడంతో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, డివిజన్ నాయకులు వినాయక్ నగర్ చౌరస్తా లో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మంగేష్ ,నవీన్, సాయి సురేష్, గోపాల్, జగదీష్ చారి, నరేందర్, శివ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె గణేష్ ముదిరాజ్ నేతృత్వంలో బిజెపి శ్రేణుల సంబరాలు



**శేరిలింగంపల్లి,జూన్ 4 (వార్తాప్రభ):** పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ గా గెలవడం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు హర్షం వ్యక్త%శీ% చేశారు. గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త గ్రామం లో బాణాసంచా కలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేశారు. విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో పలు పంచుకున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.దేశం లో మరోసారి మోడీ హ్యాట్రిక్ సాధించి ప్రధాని అవుతున్నందున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కొంచ శివరాజ్ ముదిరాజ్, శ్రీను,మల్లేష్ శివ,రాము, నారాయణ,దుర్గేష్,ప్రేమ్,రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఈటేల రాజేందర్ గెలుపు ఘనంగా సంబరాలు




**కుత్బుల్లాపూర్ జూన్ 4 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ తండా 2 లో భారతీయ జనతా పార్టీ నాయకులు ఈటేల రాజేందర్ గెలుపు పై హర్షం వ్యక్తం చేశారు. తండా లో బాణాసంచా కాల్చి మిఠాయి పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు విజయ్, యాదగిరి మాట్లాడుతూ... నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఎంతో కష్టపడిన వారికీ ధన్యవాదలు తెలిపారు. అదేవిధంగా తండా లో యువ నాయకులు ఎంతో శ్రమించినందుకే భారీ మెజార్టీతో గెలిచారన్నారు. అదేవిధంగా ఈటేల గెలుపు కొరకు శ్రమించిన ప్రతి కార్యకర్తను కలిసి బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భాస్కర్, శ్రీనివాస్,యువ నాయకులు సందీప్, అనిల్,కుమార్,పవన్, భాస్కర్,భాను, వినోద్,శ్రీకాంత్,రాకేష్, బాలకృష్ణ సిద్దు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎంపీగా ఈటెల రాజేందర్ గెలుపు



**కీసర,నాగారం,జూన్,04:( వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో మల్కాజ్గిరి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో గెలవడంతో సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి మరియు కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి,బిజెపి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నరేందర్ రెడ్డి, కిషోర్, రాజు, కపిల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిగా ఈటల రాజేందర్..?

- మల్కాజ్ గిరిపై కాషాయ జెండా ఎగరేసిన ఈటల రాజేందర్
- నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ సాధించిన బిజెపి అభ్యర్థి ఈటల
- తొలిసారిగా పార్లమెంట్లో అడుగు పెట్టబోతున్న ఈటల రాజేందర్



**మల్కాజ్ గిరి: జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2024 పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో దేశంలోని పెద్ద నియోజకవర్గం మల్కాజ్ గిరి నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ తో ఘన విజయం సాధించిన బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్. 2023 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్, గజ్వేల్ రెండు చోట్ల పోటీ చేసి ఓటమి చెందిన ఈటల రాజేందర్, ఈ సంవత్సరం ఏప్రిల్ లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి నుంచి ఘన విజయం సాధించి తొలిసారిగా పార్లమెంట్లో అడుగు పెట్టబోతున్నారు.నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ : 2009లో ఏర్పడిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో అత్యధిక మెజారిటీ సాధించిన అభ్యర్థిగా ఈటల రాజేందర్ నిలిచాడు. గత ఎన్నికలను పరిశీలించినట్లయితే 2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వే సత్యనారాయణ 93 వేల ఓట్లతో గెలుపొందారు. 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో చామకూర మల్లారెడ్డి 28 వేల ఓట్లతో గెలుపొందారు. 2019 లో జరిగిన పార్లమెంటే ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం పదివేల ఓట్ల తేడాతో గెలుపొందారు. 2024 సాధారణ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఈటల రాజేందర్ దాదాపు 4 లక్షల ఓట్ల తేడాతో భారీ విజయం సాధించారు. కేంద్ర మంత్రిగా ఈటల రాజేందర్ : ఉద్యమ నాయకుడు, ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన అనుభవం, రాష్ట్రంలో గెలుపొందిన 8 మంది బీజేపీ అభ్యర్థుల్లో అత్యధిక మెజారిటీ సాధించిన వ్యక్తి ఈటల రాజేందర్. వీటితోపాటుగా కేంద్ర నాయకత్వంతో సంబంధాలు ఉన్న వ్యక్తిగా ఈటల రాజేందర్ రాష్ట్ర రాజకీయాల్లో పేరుందారు. కాబట్టి రేపు ఏర్పడబోయే కేంద్ర ప్రభుత్వంలో ఈటల రాజేందర్ కేంద్ర మంత్రిగా అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# జామియా మసీదు మొహమ్మద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మతపరమైన శిక్షణ

- శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



**కుత్బుల్లాపూర్ జూన్ 04 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ గాంధీ నగర్లో జామియా మసీదు ముహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఒక నెల మతపరమైన శిక్షణా కోర్సుకు వివిధ పాఠశాలలకు చెందిన ముస్లిం విద్యార్థులు హాజరయ్యారు. వేసవి కాలం కావడంతో మే 1 నుండి జూన్ 2 వరకు ఒక నెల తరగతులు నిర్వహించారు. ఇందులో వారికి వేదాంతశాస్త్రం, నైతికత, ఇస్లాం యొక్క ప్రాథమిక విద్యను అందించి, ఇస్లామిక్ శిక్షణ ఇచ్చారు. ప్రత్యేకించి, వారికి తాజ్వీద్, సిరత్-ఎ-తైబా పఠనం, ఇస్లాం యొక్క సంక్షిప్త చరిత్రతో పరిచయం, ముఖ్యమైన సూరాలు, ధిక్ర్, ప్రార్థనలు, అవసరమైన ధిక్ర్, ఔరాద్‌లు కంఠస్థం చేయబడ్డాయి. అల్లాహ్ తఆలా వారిని ఇస్లాం మతం, అహ్లె-



సున్నత్, జమాత్ మతంపై స్థిరంగా ఉంచాలని, వారి విధిని చక్కదిద్దాలని తాము ప్రార్థిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం మతపరమైన శిక్షణ పూర్తయిన విద్యార్థులకు జామియా మసీదు నిర్వాహకులు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మౌలానా ముఫ్తీ, ముహమ్మద్ అన్వర్, అహ్మద్ ఖాద్రీ, సాహిబ్ ఖరీ, ముహమ్మద్ లయీఖ్ అలీ, నక్ష్బందీ నైబ్ షేక్, అల్-తఫ్సీర్, జామియా, నిజామియా, డిప్యూటీ ఇన్ ఛార్జి మౌల్వీ షేక్ ఇబ్రహీం ఖాద్రీ, కమల్ నిజామీహ్ ఇమామ్, ముహమ్మద్ గాంధీ నగర్ మసీదు ఖతీబ్, ప్రెసిడెంట్ కమిటీ ముహమ్మద్ ఖవాజా, వైస్ ప్రెసిడెంట్ జలీల్ ఖాన్, జనరల్ సెక్రటరీ మొహమ్మద్ అన్సర్ ఆర్గనైజర్, సెక్రటరీ మొహమ్మద్ వాజీద్, ట్రెజరర్ మొహమ్మద్ జహీర్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే

- కడియం కావ్య గెలుపుకు సహకరించిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు
- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి




**తొర్రూర్ జూన్ 4(వార్తా ప్రభ)**వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య కు భారీ మెజార్టీ అందించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు, పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం తొర్రూర్ లో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కర్తవ్యా దీక్షతో పని చేస్తున్నారని వారు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ కంటే 56 వేల పైచిలుకు మెజార్టీ అందించడం అభినందనీయమన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు కార్యకర్త కృషిచేసి, స్థానిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో 56 వేల పైచిలుకు మెజార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో అందించిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమండ్ల తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు నెమరు కొమ్ముల ప్రవీణ్ రావు పెదగాని సోమయ్య, కాందాడి అచ్చిరెడ్డి పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తొర్రూరు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.



**కూకట్ పల్లి,జూన్ 4 (వార్తాప్రభ):**లోక్ సభ ఎన్నిక ఫలితాల్లో మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ లో మొట్టమొదటిసారి భారతీయ జనతా పార్టీ గెలుపొందడం జరిగిందని అన్నారు. ఈటల రాజేందర్ తెలంగాణ ఏర్పాటైన తర్వాత జరిగిన మల్కాజిగిరి మూడో లోక్ సభ ఎన్నికల్లో 3,87,375 పైచిలుకు మెజారిటీతో గెలిచారని అన్నారు. ఈటల రాజేందర్ గెలుపులో భాగమైన ప్రతి ఒక్క పైస్థాయి నాయకులకు, మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు, అభిమానులకు, బీజేపీ కుటుంబసభ్యులకు, కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి విజయాలు మరిన్ని అందుకునేందుకు మరింత కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సారథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుచుకుందామన్ని అన్నారు.

# బీజేపీ గెలుపు తో కార్యాలయంలో జోరుగా సంబరాలు



**కూకట్ పల్లి జూన్ 4 (వార్తాప్రభ):** ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచిన నేపథ్యంలో కూకట్ పల్లి అసెంబ్లీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కరికీ ఒక్కరు మిఠాయి తినిపించుకుని, పటాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం నృత్యాలతో అలరించి తమ గెలుపుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. దేశంలో మరోమారు ప్రజలు మోడీ ప్రభుత్వానికే పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, ఆర్షణపల్లి సూర్యారావు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు- మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూలు, జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి విజయమే లక్ష్యంగా పని చేసిన పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలకు ఎక్సైజ్. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. నాగర్ కర్నూల్ ఎంపీగా విజయం సాధించిన మల్లు రవికి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఎడిటోరియల్

## బాబు మళ్లీ కేంద్రంలో చక్రం తిప్పబోతున్నారా ?

టీడీపీ అధినేత చంద్రబాబుకు అద్భుతమైన రోజులు రాజకీయంగా వచ్చాయి. ఏకంగా పాతికేళ్ల నాటి రాజకీయ వైభవాన్ని ఆయన జాతీయ స్థాయిలో చూడబోతున్నారు. కేంద్రంలో చూస్తే ఏ పార్టీకీ మెజారిటీ వచ్చేలా కనిపించడంలేదు.రెండు సార్లు పూర్తి మెజారిటీ సాధించి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీకి ఈసారి చుక్కలు కనిపిస్తున్నాయి. అధికారాన్ని మూడవసారి అందుకునేందుకు చమటోడ్చాల్సిన పరిస్థితి ఉంది అని అంటున్నారు. అదే టైం లో ఎన్డీయే మిత్రులుగా ఉన్న వారిలో ఏపీ నుంచి చంద్రబాబుకు ఏకంగా 16 ఎంపీ సీట్లు వచ్చేలా ఉంది.దాంతో ఇపుడు చంద్రబాబు ఎన్డీయే కూటమికి ఆశాదీపంగా మారుతున్నారు. ఆయనతో కేంద్ర పెద్దలు అందరూ టచ్ లోకి వస్తున్నారు. చంద్రబాబుకు ఫోన్ ద్వారా అభినందనలు తెలియచేసిన నరేంద్ర మోడీ ఆయనను ఎన్డీయే కన్వీనర్ గా చేస్తారు అని అంటున్నారు.అంటే ఎన్డీయే మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే బాబు అవసరం ఉంది అని బీజేపీ కచ్చితంగా భావిస్తోంది అన్న మాట. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు పాత్ర అత్యంత కీలకం అవబోతోంది. చంద్రబాబు తో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఉన్న ఇద్దరు ఎంపీలూ ఇపుడు ఎన్డీయేకు ఆక్సిజన్ గా మారనున్నారు అని అంటున్నారు.అదే విధంగా చూస్తే కనుక బీజేపీకి సొంతంగా సీట్లు ఏ విధంగా చూసినా 250 దాటేట్టుగా లేవు అని అంటున్నారు. యూపీలోనే బీజేపీ కుప్పకూలిన నేపథ్యం కనిపిస్తోంది. దాంతో ఇపుడు చంద్రబాబుతో దోస్తీయే బీజేపీని కాపాడుతుందని అంటున్నారు. బాబుని ఏదో విధంగా ఎన్డీయే కూటమిలో ఉంచుకుంటే కచ్చితంగా మూడవసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని బీజేపీ పెద్దలు భావిస్తున్నట్లుగా ఉంది.మరి ఇదే సరైన సమయం ఏపీని అన్ని విధాలుగా బాగు చేసుకునేందుకు అని అంటున్నారు. ముగిసిన అధ్యాయం ప్రత్యేక హోదా అన్న బీజేపీ పెద్దల నోటి నుంచే దానిని చంద్రబాబు సాధించనున్నారా అన్నది కూడా ఒక చర్చగా ఉంది. అదే సమయంలో ఏపీకి విభజన హామీలు అన్నీ కూడా నెరవేర్చుకోవడానికి కూడా బాబుకు ఇది సువర్ణ అవకాశం అని అంటున్నారు. పొలిటికల్ గా బాబు రాజకీయ బాహుబలి అవతారం ఎత్తేశారు. దాంతో చంద్రబాబు చక్రం ఇపుడు ఢిల్లీలో గిర్రున తిరిగే అవకాశాలు ఉన్నట్లుగా కనిపిస్తోంది.

## తెలుగుదేశం గెలుపుతో ప్రత్యేక ప్రార్ధనలు

### ముస్లిం సోదరుల మొక్కు చెల్లింపు



**ఇబ్రహీంపట్నం జూన్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభంజనం సృష్టించి తిరిగి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవటంతో టిడిపి కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ గెలుపొందడం తో స్థానిక ముస్లిం సోదరులు జండా చెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కును చెల్లించారు. అనంతరం ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఇక ప్రజలందరికీ మంచి జరుగుతుందని, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు ఆ అల్లాహ్ ఆశీస్సులు కావాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఇబ్రహీంపట్నం ముస్లిం సోదరులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గ గుడికి 32 సీట్ల బస్సును బహూకరించిన ఎస్ బి ఐ బ్యాంక్ వారు





**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడ కనకదుర్గమ్మ భక్తులకు రూ. 28 లక్షల విలువ గల 32 సీట్ల నూతన బస్సు ను భక్తుల సౌకర్యార్థం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి మంగళవారం ఎస్ బి ఐ వారు కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కె వి ఎస్ కోటేశ్వర రావు , డి.ఈ.ఈ కోటేశ్వర రావు , మరియు ఇంజినీరింగ్ అధికారులు, ఎస్ బి ఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఓం నారాయణ శర్మ , డిప్యూటీ జనరల్ మేనేజర్ మనీష్ కుమార్ సింగ్,డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి, రీజినల్ మేనేజర్లు మరియు విజయవాడ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ మరియు ఎస్ బి ఐ అధికారులు నూతన బస్సుకు ఆలయ అర్చక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు జరిపించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఎస్ బి ఐ బ్యాంకు కార్పొరేటు సామాజిక బాధ్యతగా బస్సును అందించడం ఆనందించదగ్గ విషయమని.. ఇందుకు ఎస్ బి ఐ బ్యాంకు యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు దేవస్థానం వారు పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ఇక బంగారు బాటే...చారిత్రాత్మక విజయమిది

- సైకో పోయాడు సైకిల్ వచ్చిన శుభ దినాలివి
- తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇకనుండి రాష్ట్రానికి,రాష్ట్ర ప్రజలకు బంగారు బాటే అంటూ ఇది రాష్ట్ర చారిత్రాత్మక విజయమని కృష్ణా జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి ఎన్డీయే కూటమి ఘన విజయం పట్ల ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సైకో పోయాడని సైకిల్ వచ్చిందని ఇవి శుభ దినాలని ఆయన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. సైకో పోవాలి సైకిల్ రావాలని తెదేపా నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ప్రజలల్లో చైతన్య రావడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కష్టానికీ ఓటర్లు తిరుగులేని తీర్పు ఇచ్చారని ఈ సందర్భంగా రాష్ట్ర ఓటర్లుకి రాజు సోలంకి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే విజయవాడలో మూడు నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థులకు.విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ చిన్ని కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## 39 ఏళ్లకు టిడిపికి మంగళగిరిలో గెలుపు పిలుపు

- నారా లోకేష్ నాయకత్వంలో పసుపు జెండా రెపరెపలు
- 1985లో డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు తరువాత ఇన్నేళ్లకు 2024లో నారా లోకేష్ విజయంతో రికార్డు



**మంగళగిరి: జూన్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నాళ్లకు – ఎన్నేళ్లకు మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు పిలుపు వినపడి పసుపుజెండా విజయగర్వంతో ఎగిరింది. 39 ఏళ్ల తరువాత మళ్లీ మంగళగిరి నియోజక వర్గంపై తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడింది. మంగళగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన నారా లోకేష్ భారీ మెజారిటీతో గెలిచారు. టిడిపి ఆవిర్భావం తరువాత 1983, 1985 సంవత్సరాలలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు గెలిచారు. అప్పటి నుంచీ మంగళగిరి నియోజకవర్గం పొత్తులతో కొన్నాళ్లు, పట్టు చిక్కక కొన్నాళ్లు అందని నియోజకవర్గం అయ్యింది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుగా ప్రకటించినట్టుగానే మంగళగిరి నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని మాట నిలబెట్టుకున్నారు. 39 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ గెలుపు పిలుపు వినపడని మంగళగిరి నియోజకర్గాన్ని అత్యధిక మెజారిటీతో గెలిచి సంచలనం సృష్టించారు నారా లోకేష్. టిడిపి ఆవిర్భావం తరువాత 1985లో టిడిపి మంగళగిరిలో గెలిచింది. ఆ తరువాత 1989లో కాంగ్రెస్ అభ్యర్థి గోలి వీరాంజనేయులు, 1994లో సీపీఎం నుంచి ఎన్ రామమోహనరావు, 1999,2004లో కాంగ్రెస్ నుంచి మురుగుడు హనుమంతరావు, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి కాండ్రు కమల, 2014,2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిలు విజయం సాధిస్తూ వచ్చారు. మంగళగిరి నియోజకవర్గం టిడిపికి అందనిద్రాక్షలా మారింది. మంగళగిరి నియోజకవర్గంపై తెలుగుదేశం జెండా ఎగురవేయడమే తన లక్ష్యం అంటూ ప్రతినబూని నారా లోకేష్ మరీ అహర్నిశలు కష్టపడి, ప్రజల మనస్సులు గెలుచుకుని నియోజకవర్గంలో విజేతగా నిలిచి సరికొత్త చరిత్ర సృష్టించారు.

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పాగా వేసిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ)

- స్థానికుడు కాదన్నా ప్రత్యర్థుల గుండెలపై తిరుగులేని విజయ బావుటా ఎగరేసిన సుజనా చౌదరి

**(యేమినేని వెంకట రమణ)**



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో పశ్చిమ నియోజకవర్గ చరిత్రలోనే ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఘన విజయం నియోజకవర్గ చరిత్రలోనే సువర్ణాక్షర లిఖిత పుటల్లో నమోదైందని బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగర రాజకీయ చరిత్రలో విజయవాడలో మొట్ట మొదటి మేయర్ గా ఉభయ కమ్యూనిస్టు పార్టీ అధికారం చేపట్టాగ నగర ప్రథమ మేయర్ గా టి వెంకటేశ్వరరావు చరిత్రలోనే నిలిచి పోయారు.పశ్చిమ నియోజకవర్గం కమ్యూనిస్టుల కంచుకోట ని తొలిసారిగా తెదేపా బద్ధలు కొట్టింది. ఆ తరువాత సి పి ఐ అభ్యర్థులు ఉప్పల పాటి రామచంద్రరాజు ఎమ్మెల్యే గా ,కె సుబ్బరాజు ల తరువాత కమ్యూనిస్టుల పట్టు కోల్పోయారు. ఐతే పశ్చిమ రాజకీయ చరిత్రలో కార్పొరేటర్ గా ఉత్తమ్ బండారు గెలిచాడు .అస్సలు పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేటి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సొంత మామ రాయన విశ్వేశ్వరరావు 1999లో బీజేపీ తరపున పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసే ఓటమి పాలయ్యారు. కాలక్రమంలో 2014 లో బీజేపీ అభ్యర్థిగా వెలంపల్లి శ్రీనివాసరావు ఎన్నికల బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. ఆ తరువాత పీయూష్ కుమార్ 2019 లో పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసే పరాజయం పాలయ్యారు. నేడు 2024 లో ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ అభ్యర్థి గా సుజనా చౌదరి ఘనవిజయం లో పశ్చిమ నియోజకవర్గం చరిత్రలోనే బీజేపీ తరపున విజయాన్ని సొంతం చేసుకున్నారు.

## 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**విజయవాడ పశ్చిమ, జూన్ 4 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్ డి ఏ కూటమి ఘన విజయాన్ని పురస్కరించుకొని 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం చిట్టినగర్ సెంటర్లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. మహిళలు ఆనందంతో నృత్యం చేశారు. ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల సారధ్యంలో ఈ విజయోత్సవ సంబరాలు నిర్వహించామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు గొప్ప నిర్ణయాన్ని తీసుకుని చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రి చేశారని కొనియాడారు. చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) , విజయవాడ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే వై సుజనా చౌదరి నాయకత్వంలో విజయవాడ నగరం శరవేగంగా అభివృద్ధి చెందగలరని అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ లకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం మొత్తం ఎన్డీఏ కూటమి విజయం పట్ల ఎంతో సంతోషంగా ఉందని రమణ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం 48, 49 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జి గణపా రాము, తెలుగుదేశం నాయకులు మద్దినేని చెంచయ్య, బెవర జోగేష్, ఎస్కే నాగూర్ , ఎస్కే సుభాని , పిల్లా వెంకన్న , బోయళ్ల కృష్ణ ,ఉప్పాడి రాము, పొన్నాడ రాము, పిల్లా సాయి, అడ్డూరి శంకర్, ఎస్కే కాజా, లొల్ల కరుణాకర్ ,చొక్కార అప్పారావు, పిల్లా బంగారయ్య, రాయన రాజా, పేరాబత్తుల వీర కుమార్, టిడిపి మహిళా నాయక రాళ్లు పేరా బత్తుల రాజేశ్వరి , బొంత సీత, దాసరి నాగమణి, వీర్ల రమణమ్మ, లింగం వాణి ,కరక కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ దుర్గమ్మను దర్శించుకుని కౌంటింగ్ కేంద్రాలకు బయలుదేరిన కేశినేని శివనాథ్





**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి )** ఎన్డీయే కూటమి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ మంగళవారం ఉదయం కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళటానికి ముందుగా శ్రీ కనకదుర్గమ్మ వారిని సతీసమేతంగా దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చేవిధంగా ఆశీస్సులు అందించాలని,రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బంగారు బాట కావాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేందుకు దీవెనలు అందించాలని కోరుకున్నారు. అనంతరం కౌంటింగ్ కేంద్రాలకు కేశినేని శివనాథ్ బయలుదేరారు.

## బందరు గడ్డ కొల్లు రవీంద్ర అడ్డ!!!

- అధిక మెజారిటీతో విజయం!!!
- ఆనందంలో పార్టీ శ్రేణులు!!!



**మచిలీపట్నం జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి )** మచిలీపట్నం మంగళవారం ఎప్పుడు ఎప్పుడా అని గత 21 రోజుల నుంచి ఉత్కంఠ భరితంగా ఎదురు చూస్తున్న బందరు ఎమ్మెల్యే ఎన్నికల ఫలితాలలో అధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొల్లు రవీంద్ర విజయం సాధించారు. కొల్లు విజయంతో ఎన్డిఏ పార్టీ శ్రేణులలో ఆనందం నెలకొంది. బందరుగడ్డ కొల్లు రవీంద్ర అడ్డాగా మరొక మారు 50వేల పైచిలుకు మెజారిటీతో నిరూపించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసిపి పార్టీ రాష్ట్రంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది అన్నారు. అత్యధిక మెజార్టీ తో గెలిపించినందుకు నియోజవర్గ ప్రజలకు ఋణ పడి ఉంటానని నియోజవర్గ అభివృద్ధితో ఋణం తీర్చుకుంటాను అని అన్నారు. వై నాట్ 175 సీట్లు అన్న జగన్కు 11 సీట్లు కూడా రాని పరిస్థితి నెలకొంది. నవరత్నాల ముఖ్యమంత్రి కి కేవలం ఇంకో రెండు రత్నాలు ఇచ్చి 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పారు అని ఎద్దేవా చేశారు.మచిలీపట్నం ప్రజలకు మాటిచ్చినట్టు నియోజకవర్గాన్ని దేశంలోనే అత్యున్నత స్థాయిలో నియోజకవర్గంను తీర్చిదిద్దుతానని గెలుపు కోసం పనిచేసిన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## తిరువూరు సెంటిమెంట్ పండించిన కృషీవలుడు కొలిక పూడి



**విస్సన్నపేట జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గ సెంటిమెంట్ ను పండించిన కృషి వలుడు తిరువూరు టిడిపి శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు అని పలువురు అంటున్నారు. తిరువూరు నియోజకవర్గంలో గెలుపొందిన అభ్యర్థి ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైతే ఆ రాజకీయ పార్టీకి చెందిన శాసనసభ పక్ష నాయకుడే ముఖ్యమంత్రిగా పరిపాలన అందించడం అనతి కాలంగా జరుగుతూ వస్తుంది. తిరువూరు నియోజకవర్గంలో 21 250 ఓట్లతో అఖండ మెజార్టీ సాధించటం ఆయనకే సాధ్యమైందని రాజకీయ మేధావులు అనుకుంటున్నారు .

## ఇది ప్రజావిజయం..ప్రజలకే అంకితం - నారా లోకేష్



**గుంటూరు, :జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇది ప్రజావిజయం. 91,413 ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలకే ఈ విజయం అంకితం. గెలుపు నా బాధ్యతని మరింత పెంచిందని నారా లోకేష్ అన్నారు. అంతా కలిసి మంగళగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందాం. ఘనవిజయం అందించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు, మంగళగిరి కార్యాలయ సిబ్బంది, మీడియా మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ పేర్కొన్నారు.

# కౌంటింగ్ ప్రశాంతం

- ఊపిరి పీల్చుకున్న అధికారులు
- కౌంటింగ్ పరిసర ప్రాంతాల్లో భారీ బందోబస్తు





**ఇబ్రహీంపట్నం జూన్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):–** 2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ మంగళవారం నాడు ముగిసింది. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇబ్రహీంపట్నం నిమ్రా కాలేజ్ మరియు నోవా కాలేజీ వద్ద ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన 7 నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించిన కౌంటింగ్ సెంటర్లో ఏర్పాటు చేశారు. ముందుగా కౌంటింగ్ కలెక్టర్ మరియు ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ప్రక్రియకు కావలసిన ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. కౌంటింగ్ కేంద్రాలనేనా నోవా కాలేజ్ మరియు నిమ్రా కాలేజ్ పరిసర ప్రాంతాల్లో భారీ బందోబస్తు నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో పవిత్ర సంగమం వద్ద పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడ నుండి బస్సులలో కౌంటింగ్ కేంద్రాల వరకు ఏజెంట్లను సిబ్బందిని తీసుకువెళ్లారు. కౌంటింగ్ పరిసర ప్రాంతాలలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మొత్తం బంద్ వాతావరణాన్ని తలపించింది. దుకాణాలు పోలీసులు మూయించి వేశారు. ఎక్కడా కూడా జనాలు గుంపుగా ఉ ఒడకుండా 144 సెక్షన్ అమలు చేశారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే గెలుపుని అధికారులను ప్రత్యేక బందోబస్తుతో వారి స్వగృహాల వద్దకు తీసుకువెళ్లారు. మొత్తానికి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగించడంతో ఊపిరి పీల్చుకున్నారు అధికారులు పోలీసులు.

# 'కోట్ల" గెలుపుతో ఎమ్మిగనూరులో సంబరాలు





**ఎమ్మిగనూరు జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ శాసనసభ్యులుగా గెలుపొందడంతో కోట్ల వర్గీయులు, టిడిపి శ్రేణులు టిడిపి నేతలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కే.పార్థసారథి రెడ్డి, ఆరవీటి సుధాకర్ శెట్టి, బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం టిడిపి కురవ సాధికార కమిటీ సభ్యులు అడ్వకేట్ కేటి మల్లికార్జున, ఎమ్మిగనూరు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో టిడిపి నాయకులు ఎమ్మిగనూరు మండలం నుండి మల్కాపురం పురుషోత్తమ రెడ్డి,పార్లపల్లి పాపారాయుడు, కడివెల్ల లింగన్న, కే తిమ్మాపురం బీటీ చిన్న హనుమంతు, ఉప్పర వీరేష్, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల నాగరాజు, వెంకటేష్, నందవరం మండలం నుండి ముగతి వీరారెడ్డి,టి. సోమల గూడూరు కమలనాబరెడ్డి, గంగవరం విరుపాక్షి రెడ్డి, రాయచోటి సుధాకర్ రెడ్డి, మారెప్ప, ఎమ్మిగనూరు టౌన్ నుండి మైనార్టీ నాయకులు కేఎండి అబ్దుల్ జబ్బర్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, రుద్రాక్షల రంగన్న, ఎన్టీఆర్ ఫ్యాన్స్ సప్లయర్స్ బంగారప్ప, అల్వాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



**మచిలీపట్నం లోక్ సభ పరిధిలో కౌంటింగ్ ముగిసేసరికి జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి గారు 233,179 ఓట్ల భారీ మెజార్టీతో విజయం.... వార్తా ప్రభ, మచిలీపట్నం**

# బీజేపీ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపీ విజయోత్సవాలు

**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డిఏ కూటమి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ(సుజన)చౌదరి అత్యంత భారీ మెజారిటీతో గెలుపును పురస్కరించుకొని బిజెపి సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేపలమార్కెట్ దగ్గర దూదిఫ్యాక్టరీ సందులో జరిగిన ఈ వేడుకలు ఈ సందర్భంగా పోతిన వెంకటేశ్వరరావు కేకు కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. పోతిన యువత టపాసులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోతిన మాట్లాడుతూ ముందుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు భారీ సీట్లు మెజారిటీ మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాశనసభ్యులుగా యలమంచిలి సత్యనారాయణ(సుజన)చౌదరికి ఇప్పటి వరకు ఎన్నడూ ఎరుగని విధంగా అతిభారీ ఓట్లు మెజారిటీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొని ఇబ్బందులు పడుతువచ్చారు. దానికి నిదర్శనమే ఈ ఫలితారు అని కొనియాడారు. సుజనాచౌదరి పశ్చిమ నియోజకవర్గాని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పీయూష్ దేశాయ్, పోతిన బేసికంటేశ్వరుడు, పోతిన అచ్యుతరావు, దొడ్ల రాజా, పోతిన అవినాష్, నాళం సుబ్బారావు, జనసేన నాయకులు ఆలమూరి చందు, శ్రీకాకులపు అనిల్, పిళ్ళా శ్రీకాంత్, బాకీ ప్రసన్న, టిడిపి నాయకులు రాయన రాజేశ్వరరావు, పోతిన అశోక్, తమ్మిన బుల్లెయ్య, పోతిన కనకారావు, మాబు, రసూల్, ఈది కిషోర్, చంటి తదితరులు పాల్గొన్నారు.





# ఎంపిగా భారీ మెజార్టీతో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసిన కేశినేని శివనాథ్ (ఎంపి)

- విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం న్యూరికార్డ్
- కేశినేని శివనాథ్ కి బ్రహ్మరథం పట్టిన ఓటర్లు
- ఎన్నికల ధృవీకరణ పత్రం అందుకున్న కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) తన ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి కేశినేని నాని పై భారీ మెజార్టీ తో గెలుపు అందుకున్నారు. కేశినేని శివనాథ్ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 2, 82, 035 ఓట్ల మెజార్టీ సాధించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఆర్వో కేశినేని శివనాథ్ ఎన్నికల ధృవీకరణ పత్రం అందజేశారు. ఇప్పటి వరకు విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో లగడపాటి రాజగోపాల్ లక్ష ఓట్లమెజార్టీ రికార్డ్ వుండగా ఆ రికార్డ్ ను కేశినేని శివనాథ్ బద్దలు కొట్టి...2, 82, 035 ఓట్ల మెజార్టీతో సరికొత్త రికార్డ్ సృష్టించారు. దీంతో కేశినేని శివనాథ్ కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.. తనకి ఇంతటి భారీ విజయాన్ని అందించిన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, ఎన్డీయే కూటమి నాయకులకి, కార్యకర్తలకి కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైలవరంలో వసంత ప్రభంజనం

- మైలవరం చరిత్రలోనే అత్యధిక మెజారిటీ
- ఆందోత్సవాల్లో కార్యకర్తలు



**ఇబ్రహీంపట్నం జూన్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):–** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జరిగిన ఎన్నికల ఫలితాలలో మైలవరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ ప్రభంజనం సృష్టించారు. మైలవరం చరిత్రలోనే అత్యధిక భారీ మెజారిటీ వసంత కృష్ణ ప్రసాద్ కు రావడం విశేషం. సుమారు 42,000 పైలెకు ఓట్లతో వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తన ప్రత్యర్థి వైఎస్ఆర్సిపి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు పై గెలుపొందారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభంజనం వచ్చినప్పటికీ మైలవరం నియోజకవర్గంలో వసంత కృష్ణ ప్రసాద్ గతంలో చేసిన సానుకూల పనులు మళ్లీ ఆయన భారీ మెజార్టీకి దోహదం చేశాయి. 1957లో మైలవరం ఏర్పడిన తర్వాత దివంగత నేత చనుమోలు వెంకట్రావు 24 వేల మెజారిటీతో గెలుపొంది చరిత్ర సృష్టించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత వసంత కృష్ణ ప్రసాద్ ఎవరికి అందని విధంగా 42 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి మైలవరం చరిత్రను తిరగరాశారు. ఈ మెజార్టీని అందుకోవటం ఇప్పటిలో ఎవరి తరం కాదని స్థానికులు అభిప్రాయం. కౌంటింగ్ ప్రారంభం అయినప్పటినుండి ఎక్కడ ఆదిపత్యం తగ్గకుండా కొనసాగించారు వసంత. వైఎస్ఆర్సిపి కంచుకోటలను సైతం బద్దలు చేస్తూ భారీ మెజార్టీని సాధించారు వసంత కృష్ణ ప్రసాద్. గొల్లపూడిలోని తన కార్యాలయంలో కుటుంబ సభ్యులతో పాటు కౌంటింగ్ టీవీలో వీక్షించారు. గెలుపు అరంతరం కౌంటింగ్ కేంద్రానికి వచ్చి గెలుపు పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా తన గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వసంత కృష్ణ ప్రసాద్. వసంత కృష్ణ ప్రసాద్ గెలుపుతో మైలవరంలో సంబరాలు జరుపుకున్నారు కూటమి కార్యకర్తలు.

# గన్నవరం నియోజకవర్గ చరిత్రలో యార్లగడ్డకు అత్యధిక మెజారిటీ

**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో 71 గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ఈరోజు ఎన్నికల కమీషన్ వారి ఆద్వర్యంలో జరిగిన ఎన్నికల లెక్కింపులో గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ పై 37628 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.కృష్ణా యూనివర్సిటీలో జరిగిన ఎన్నికల లెక్కింపు అనంతరం నియోజకవర్గ ఎన్నికల అధికారిణి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ యార్లగడ్డ వెంకట్రావుకు సర్టిఫికెట్ ఆఫ్ ఎలక్షన్, ఫారం 22 అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు కృష్ణా యూనివర్సిటీ ఆవరణలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తనకు టికెట్ ఇచ్చి ప్రోత్సహించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ విజయం గన్నవరం నియోజకవర్గ కార్యకర్తలదేనని అన్నారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా టిడిపి సూపర్ సిక్స్ తో పాటు గన్నవరం నియోజకవర్గంలో తాను ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలుచేసి రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రభాగాన గన్నవరం నియోజకవర్గాన్ని నిలుపటానికి నిరివిరామంగా కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఏజెంట్లు రాష్ట్ర టిడిపి నాయకులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గూడవల్లి నరసింహారావు, వేములపల్లి శ్రీనివాసరావు, కొల్లా ఆనంద్ కుమార్, అడుసుమిల్లి నవీన్, యనమదల సుధాకర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గన్నవరం తహశీల్దారు ఎన్.యస్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కైకలూరులో కామినేని గెలుపు కూటమి నాయకులు సంబరాలు

- ప్రత్యర్థి డిఎన్ఆర్ పై 45,273 ఓట్ల మెజార్టీతో కామినేని శ్రీనివాస్ గెలుపు.




**కైకలూరు జూన్ 4 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ విజయం సాధించారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆయన తన సమీప ప్రత్యర్థి దూలం నాగేశ్వరరావు పై 45273 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి, కైకలూరు లో నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, జనసేన, నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు కూటమి శ్రేణులు కామినేని గెలుపును పురస్కరించుకుని సంబరాలు చేసుకుంటున్నారు.



# తిరువూరు మాజీ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి ఇంట సంబరాలు



**విస్సన్నపేట జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరువూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి ఇంటి ప్రాంగణంలో కూటమి విజయంతో భారీ సంబరాలలో భాగంగా పరిసర ప్రాంత వాసులు ర్యాలీగా వచ్చి బాణాసంచాలు కాల్చి స్వీట్ లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విలువలకు విశ్వసనీయతకు కట్టుబడి ఉన్నానని కష్టకాలంలో వైసిపి పార్టీని నమ్ముకున్న నాకు అన్యాయం చేశారని నేను పడిన మానసిక వ్యధకు నా వర్గం అనుకున్న వారు ఇటు పామర్రు నియోజకవర్గంలోనూ అటు తిరువూరు నియోజకవర్గంలోనూ తనతోపాటు టిడిపికి మద్దతు తెలపడం జరిగిందని మీడియా సమావేశంలో తెలియజేశారు. ఇటు తిరువూరు అటు పామర్రు నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీకి తాను మద్దతుతో తనను అభిమానించి గతంలో ఎప్పుడూ లేని భారీ మెజార్టీ దిశగా ఓట్లు వేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పు చేస్తే తల్లి, తమ్ముళ్లు అయినా ఒకటే అన్న ఆది శేషుడు..

## విష్ణు శేషతల్పంగా ఎలా మారాడో తెలుసా..!



హిందువులు ప్రకృతిలోని ప్రతి జీవిలో దైవాన్ని చూస్తారు. పాము, కుక్క నెమలి, ఆవు ఇలా ప్రతి జీవిని పూజిస్తారు. అలాంటి జీవుల్లో ఒకటి పాము..హిందూ పురాణాల ప్రకారం పాల సముద్రంలో శ్రీ మహావిష్ణువు శయనించే శేషతల్పమే ఆదిశేషుడు. సర్పాలకు ఆద్యుడు. అందువల్ల శేషుడు విశ్వంలోని మొదటి పాముగా పరిగణించబడ్డాడు. ఈ సర్పానికే అనంత శేషుడనే పేరు కూడా ఉంది. ఆది శేషుడు వేయి పడగలను కలిగి ఉన్నాడు. తన పడగలపై గ్రహాలతో సహా సమస్త భూమండల బరువును మోస్తున్నాడు. విశ్వం సృష్టి , విధ్వంసంలో శేషుడికి ప్రత్యేక పాత్ర ఉంది. ఆది శేషుడు అవతారాల వర్ణనలు మహాభారతం, రామాయణం సహా అనేక ఇతర పురాణాలలో కూడా కనిపిస్తాయి. అయితే ఆది శేషుడు తన తల్లి చేసిన మోసానికి కోపం వచ్చి ఆమెను విడిచిపెట్టాడు. ఆ తర్వాత శాశ్వతంగా వైకుంటానికి చేరుకొని శ్రీ మహా విష్ణువు శయన తలపంగా సేవలను అందిస్తున్నాడు. శేషనాగ జననం బ్రహ్మ మానస కుమారుడు ప్రజాపతి కశ్యపుడికి ఇద్దరు భార్యలు. దక్ష ప్రజాపతి కుమార్తెలు కద్రూ, వినతలు. ఒకసారి సంతోషంగా కశ్యప మహర్షి వినీత, కద్రుని ఏదైనా వరం కోరుకోమని అడిగాడు. ఆ తర్వాత కద్రుడు తనంత ప్రకాశవంతంగా వెయ్యి పాములకు జన్మ నిచ్చే వరం కోరగా, వినత కేవలం ఇద్దరు బలవంతులైన పుత్రులకు జన్మ నిచ్చే వరాన్ని కోరింది. ఆ వరం పొందిన తర్వాత కద్రుడు 100 పాములకు జన్మనిచ్చింది. పాములలో శేషనాగుడు మొదట జన్మించాడు. వినతకు ఇద్దరు పక్షులు జన్మించాయి. తన తల్లి, సోదరులను విడిచిపెట్టిన శేషనాగుడు కద్రు, వినీత దక్ష్ ప్రజాపతి కుమార్తెలు అయినప్పటికీ, కద్రుకి.. వినత అంటే అసూయ. కద్రు ఒకసారి వినీతను ఒక ఆటలో మోసంతో ఓడించి తన బానిసగా చేసుకుంది. తన తల్లి, సోదరులు కలిసి తన తల్లిలాంటి వినతను మోసం చేయడం చూసిన శేషనాగుడు చాలా బాధపడ్డాడు. అప్పుడే అతను తన తల్లిని, సోదరులను విడిచిపెట్టాడు. తర్వాత గంధమాదన పర్వతంపై తపస్సు చేయడం ప్రారంభించాడు. బ్రహ్మదేవుని నుండి వరం శేషనాగుడు కఠోర తపస్సు చేసి బ్రహ్మదేవుడిని సంతోషపెట్టాడు. తనకు వరం ఇవ్వడానికి వచ్చిన బ్రహ్మదేవుడితో అన్నాడు, ప్రభూ నా సోదరులందరూ స్వార్థపరులు నేను వారితో కలిసి జీవించ లేను.. అది కు ఇష్టం లేదని చెప్పాడు. శేషనాగుడి ఈ నిస్వార్థ భక్తికి సంతోషించిన బ్రహ్మ దేవుడు నీ మనస్సు ఎప్పుడూ విష్ణువు నామం నుంచి ఎప్పటికీ వైదొలగదని వరం ఇచ్చాడు. అలాగే నిరంతరం కదిలే భూమిని నీ పడగలపై ధరించే అదృష్టం దక్కుతుందని వరం ఇచ్చాడు. అప్పటి నుంచి శేష నాగుడు భూమిని తన పడగపై మోస్తూ ఉన్నాడని చెబుతారు. అనంత నాగ శేషుడు శేష నాగుడి తల్లి పేరు కద్రు అయినందున,, ఇతనిని కద్రునందన్ అని కూడా పిలుస్తారు, అనంత నాగు, ఆదిశేషుడు, కశ్యప్ మొదలైన పేర్లతో కూడా పిలుస్తారు. ఇతర మత గ్రంథాల్లో అనేక ఇతర పాముల వివరణ కనిపిస్తుంది. వాసుకి, తక్షకుడు, కర్కోటకుడు, ధనంజయుడు వంటి పాముల ప్రస్తావన ఉంది. వీరంతా ఆది శేషుడు తమ్ముళ్లు. శేషనాగుడు శ్రీ మహా విష్ణువుతో పాటు అనేక అవతారాలు ధరించాడు. మహాభారత గ్రంథం ప్రకారం శేషనాగ్ త్రేతాయుగంలో లక్ష్మణుడిగా అవతరించాడు, ద్వాపర యుగంలో బల రాముడిగా అవతరించాడు.

# కేవలం 45పైసలకే రూ.10 లక్షల ఇన్సూరెన్స్.. ఏంటి నమ్మట్లేదా? అయితే ఈ స్టోరీ చదవండి




చాలా మంది రైలు ప్రయాణం చేస్తుంటారు. కానీ అందరికి కొన్ని విషయాలు తెలిసి ఉండవు. రైలు ప్రయాణం చేసేవారి కూడా ఇన్సూరెన్స్ ఉంటుందన్న విషయం మీకు తెలుసా? ఈ ఇన్సూరెన్స్ కూడా రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుంది. మీరు రైల్వేలో ప్రయాణిస్తున్నట్లయితే, ఈ ప్రత్యేక బీమా సేవ గురించి మీరు తప్పక తెలుసుకోవాలి. కేవలం 45 పైసలు ఖర్చు చేయడం ద్వారా మీరు ఈ లక్షలాది రూపాయల బీమా కవర్ పొందవచ్చు. మీరు టికెట్ బుక్ చేసుకున్నప్పుడల్లా ఈ ప్రయాణ బీమా తీసుకోండి. ఇది మీ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేస్తుంది. టిక్కెట్‌ను బుక్ చేసుకునే సమయంలో ప్రయాణీకుడు ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవాలా వద్దా అనే ఆప్షన్ ఉంటుంది. ఇందుకోసం వారి నుంచి నామమాత్రంగా 45 పైసలు వసూలు చేస్తారు. ఎంత ఖర్చవుతుంది? రైలు ప్రమాదంలో ప్రయాణికుడు గాయపడితే, అతనికి రూ.7.5 లక్షల బీమా సౌకర్యం లభిస్తుంది. అలాగే రూ.2 లక్షల విలువైన ఆసుపత్రి చికిత్స ఉచితం. ప్రమాదంలో ప్రయాణికుడు చనిపోతే లేదా శాశ్వతంగా అంగవైకల్యం చెందితే, అతని కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల బీమా లభిస్తుంది. 45 పైసల బీమా తీసుకునే వారు మాత్రమే ఈ బీమాను క్లెయిమ్ చేసుకోవచ్చు. టిక్కెట్‌ను బుక్ చేసేటప్పుడు మీరు నామినీ వివరాలను సరిగ్గా పూరించడం మర్చిపోవద్దు. ఇది చాలా ముఖ్యమైనది. క్లెయిమ్ ఎలా పొందాలి? ఏదైనా ప్రమాదం జరిగితే, టిక్కెట్లను బుక్ చేసుకునే సమయంలో ప్రయాణ బీమా తీసుకున్న ప్రయాణికులందరికీ ఇది లభిస్తుంది. ఈ బీమా కింద అతనికి 10 లక్షల రూపాయలు అందుతాయి. అయితే దానిని క్లెయిమ్ చేసే పద్ధతి భిన్నంగా ఉంటుంది. రైల్వే ఈ డబ్బును అందించదు. కానీ ప్రయాణ బీమాను తీసుకున్న సంస్థ ఈ బీమా రక్షణను అందిస్తుంది. నియమాలు ఏమిటి? ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు మాత్రమే ప్రయాణ బీమా అందుబాటులో ఉంటుంది. అదే సమయంలో ఒక %ూచీ=%లో బుక్ చేసిన అన్ని టిక్కెట్లు ప్రయాణ బీమా ప్రయోజనాన్ని పొందుతాయి. నిర్ధారిత, ఆర్ఏసీ టిక్కెట్ హెూల్డర్లకు మాత్రమే ప్రయాణ బీమా అందుబాటులో ఉంటుంది. నామినీ లేదా లబ్ధిదారు రైలు ప్రమాదం జరిగిన 4 నెలలలోపు ప్రయాణ బీమాను క్లెయిమ్ చేయాలి. దీని కోసం మీరు బీమా చేసిన కంపెనీకి వెళ్లి మీ వివరాలను తెలియజేయాలి. మీరు కొన్ని రోజుల్లో మీ ప్రయాణ బీమాను అందుకుంటారు.

# జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పిన నిరుద్యోగ యువత

- నిరుద్యోగ సమస్య పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలి.
- అధికారం చేపట్టనున్న చంద్రబాబు కి అభినందనలు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్ బాబు.

**విజయవాడ, జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాను. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేస్తాను, అయినా మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగ యువతను మోసం చేసి నాలుగున్నర సంవత్సరాలు పైగా అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత తగిన బుద్ధి చెప్పారని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు నక్కి లెనిన్ బాబులు అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని నిరుద్యోగులకు నిరుద్యోగుల సంఘాలకు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇవ్వడంతోనే ఎవరు ఊహించని రీతిలో 160 సీట్లు పైబడి తెలుగుదేశం కూటమికి ప్రజలు నిరుద్యోగులు పట్టం కట్టారని నూతనంగా ఏర్పడబోయేటటువంటి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. జూన్ 9న ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ గతంలో తెలుగుదేశం హయాంలో జరిగిన పొరపాట్లు పునారవృతం కాకుండా నిరుద్యోగుల పక్షాన నిలబడాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేసి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇవ్వగలం ద్వారా మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన హామీలను నమ్మి రాష్ట్ర ప్రజలు నిరుద్యోగ యువత విద్యార్థులు పెద్ద ఎత్తున ఓట్లు వేసి అత్యధిక సీట్లను కట్టబెట్టారని ప్రజల నిరుద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నూతన ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కొరకు నిరుద్యోగులకు లబ్ధి చేకూరే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# నారాయణలో...720/720 మార్కులు

- జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు
- నీట్ - 2024లో నారాయణ విజయఢంకా
- విద్యార్థుల్ని అభినందించిన అధ్యాపక బృందం



**నెల్లూరు, జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: జాతీయస్థాయిలో 720/720 మార్కులతో 1వ ర్యాంకుతోపాటు, 715, 715, 705, 700, వంటి అత్యుత్తమ మార్కులతో ఓపెన్ కేటగిరిలో 106, 135, 1310, 1987 వంటి జాతీయస్థాయి ర్యాంకులతో మరోసారి అగ్రస్థానంలో నిలిచి మరెవ్వరు అందుకోలేని విజయాన్ని సొంతం చేసుకున్న నెల్లూరు నారాయణ మెడికల్ అకాడమి. నేడు ప్రకటించిన నీట్-2024 ఫలితాల్లో నెల్లూరు నారాయణ మెడికల్ అకాడమి విద్యార్థినీ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించి తమకు తామే సాటి అని, తామే నెంబర్వన్ అని జాతీయస్థాయిలో మరొక్కసారి నిరూపించి నారాయణ కీర్తిపతాకను మరియు సింహపురి కీర్తిప్రతిష్ఠలను చాటిచెప్పారు. మెడికల్ విభాగంలో జాతీయస్థాయిలో ఓపెన్ కేటగిరిలో నారాయణ విద్యాసంస్థల నుంచి 8మంది విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించగా అందులో నెల్లూరు నారాయణ మెడికల్ అకాడమి విద్యార్థి కె. సందీప్ చౌదరి (H.T.1203040193) 720 మార్కులతో 1వ ర్యాంకు సాధించారు. కే వెంకట సాత్విక్ (H.T. 12030110030) 715 మార్కులతో 106వ ర్యాంకు, కె. సౌరబ్ రెడ్డి (H.T. 1203010821) 715 మార్కులతో 135వ ర్యాంకు, బి. ఫణిశ్రీ శశాక్ (H.T 1203010733) 705 మార్కులతో 1310వ ర్యాంకు, 2. (H.T. 240410820345) 700 మార్కులతో 1987వ ర్యాంకులు సాధించారని, మరియు దాదాపు 320 మెడికల్ సీట్లు నెల్లూరు నారాయణ విద్యార్థులు సాధించగలరని నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ డా. నారాయణ, జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 700పైగా 5గురు, 650పైగా 26గురు, 600పైగా 84 మంది. 500పైగా 269మంది విద్యార్థులు సాధించారని, ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి నారాయణ యాజమాన్యం అభినందనలు తెలియజేసింది. నారాయణ మైక్రో షెడ్యూల్, ప్రణాళికాబద్ధమైన బోధనా పద్ధతులు, అనాలిసిస్లు. పేపర్ డిస్కషన్ మరియు పరీక్షా విధానాల వల్ల తమ పిల్లలు ఇంతటి అత్యుత్తమ ఫలితాలను సాధించారని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్, డీన్లు, డీజీఎంలు. ఏజీఎంలు, ప్రిన్సిపాల్స్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిద్రండులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం కూటమి గెలుపు పై హర్షం.

## ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారు - ఎన్జీవో నేత విద్యాసాగర్

**అమరావతి జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి భారీ ఆదిత్యాన్ని కల్పిస్తూ ప్రజలు యిచ్చిన చారిత్రాత్మక తీర్పుపై ఏపీ ఎన్జీవో నేత ఏ విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలియజేశారు. చారిత్రాత్మకమైన ఈ తీర్పులో ఉద్యోగులు ప్రముఖ పాత్ర పోషించారని పోస్టల్ బ్యాలెట్ల విషయంలో, కుటుంబ సభ్యుల విషయంలో చిత్తశుద్ధిని ప్రదర్శించి ఉద్యోగుల రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఐదు లక్షల పైగా పోస్టల్ బ్యాలెట్ ను ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఉద్యోగులు 80 శాతం పైగా ఓట్లు వేసి ప్రజా తీర్పుకి మార్గదర్శకులు అయ్యారని, ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మరియు ప్రజాస్వామ్యంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని, ఉద్యోగులను నిర్లక్ష్యపూరితంగా చూడకూడదని ఎన్నికలు మరోసారి రుజువు చేశాయని తెలిపారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ విషయంలోనూ, అనేక సాంకేతిక అంశాలలోనూ పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎన్నికల కమిషన్ వారికి మరియు జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి అనేక సమస్యలతో సతమతమయ్యామని, నూతనంగా ఏర్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు పూర్తి సహకారం అందిస్తామన్నారు. సమస్యల పరిష్కారంలో, స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పే విషయంలో సానుకూలంగా ఉంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.అలాగే జనసేనాని పవన్ కళ్యాణ్ గారికి అభినందనలు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపించటం నారా చంద్రబాబు నాయుడు గారు కృత కృత్యులు కావాలని ఆశిస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు.





గుంటూరు పార్లమెంటు నియోజకవర్గంలో గెలుపొందిన టీడీపి అభ్యర్థి డా.చంద్ర శేఖర్ పెమ్మసాని కు డిక్లరేషన్ ఫారం అందిస్తున్న గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి **వార్తా ప్రభ, గుంటూరు**




నూజివీడు శాసనసభ్యులుగా తెలుగుదేశ పార్టీ నుంచి అఖండ మెజార్టీ సాధించిన కొలుసు పార్థసారది ఎన్నిక పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి అందుకుంటున్న చిత్రం:**- వార్తా ప్రభ, నూజివీడు**

# కేదార్‌నాథ్‌కు పోటెత్తుతున్న భక్తులు.. గంటకు 1,800 మందికి పైగా భక్తుల దర్శనం.. ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం



ఛార్ ధామ్ యాత్ర దర్శనానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ తగిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోంది. భక్తుల రద్దీని అనుసరించి గంటకు 1,800 మందికి పైగా భక్తులు కేదార్‌నాథ్‌ను దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులు అర్ధరాత్రి 12 గంటల వరకు స్వామివారిని దర్శించుకునేలా అవకాశం కల్పించారు. మే 10న ప్రారంభమైన కేదార్‌నాథ్ యాత్ర.. మే నెల ముగిసేవరకూ కేవలం 20 రోజుల్లోనే 5, 54 , 671 మంది భక్తులు కేదార్‌నాథ్‌ను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. చార్‌ధామ్ యాత్రకు ప్రభుత్వం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించిన నేపథ్యంలో జూన్ రెండవవారం నుంచి భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కేదార్‌నాథ్‌లో భక్తులకు దర్శనం మరింత సులభతరం చేసేందుకు ఆలయ అధికారులు ?ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. రోజుకు 36 వేల మంది భక్తులకు దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. కేదారేశ్వరుని దర్శనం ఉదయం 4.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3.30 వరకు కొనసాగుతుంది. 30నిమిషాల పాటు స్వామివారికి బాల భోగం సమర్పిస్తారు. ఆ సమయంలో ఆలయాన్ని కొద్దిసేపు మూసివేస్తారు. తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి మొదలై 7 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. అర్ధరాత్రి 12 గంటల వరకు నిర్వహించే సాయంత్రం హారతితో బాబా కేదార్ శృంగార దర్శనం ప్రారంభమవుతుంది. రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు భక్తుల పూజలు నిర్వహిస్తున్నారు. కేదార్‌నాథ్‌లో యాత్ర విజయవంతం భక్తులకు దర్శనం కల్పించడంలో ఆలయ అధికారులు, సిబ్బంది ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.

# పశుపతినాథ్ ఆలయంలో మిస్టరీలు.. మోక్షాన్ని ఇచ్చే శివయ్య దర్శనం..



శివుని పశుపతినాథ్ ఆలయం 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన కేదార్‌నాథ్‌లో సగంగా పరిగణించ˘బడుతుంది. ఇది నేపాల్ రాజధాని ఖాట్మండుకు వాయువ్యంగా 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవ్‌పటాన్ గ్రామంలో బాగ్మతి నది ఒడ్డున ఉన్న పశు పతినాథ్ ఆలయం. నేటికీ ఇక్కడ శివుడు కొలువై ఉంటాడని నమ్ముతారు. అంతే కాకుండా ఈ దేవాలయానికి సంబంధించి అనేక రహస్యాల గురించి కథలు కథలుగా వినిపిస్తూనే ఉన్నాయి. పశుపతినాథ్ ఆలయ చరిత్ర పశుపతి నాథ్ అనేది భోలాశంకరుడి మరొక పేరు. అంటే శివుడు నాలుగు దిక్కుల్లోనూ ఉన్నాడు. మత గ్రంథాల ప్రకారం భగవంతుడు శ్రీ పశుపతినాథ్ పరబ్రహ్మ శివుని శాశ్వతమైన రూపం. శివయ్యను పంచ వక్త్రం త్రినేత్రం అని పిలుస్తారు. ఓంకారం శివుని దక్షిణ ముఖ నోటి నుండి 'అ' కారం, పడమర నోటి నుండి 'ఉ' కారం, ఉత్తర నోటి నుండి 'మ కారం', తూర్పు నోటి నుండి 'చంద్రవిందు', ఎగువ ఈశాన్య నోటి నుంచి 'నాద్' రూపంలో ఉద్భవించింది. క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో సోమదేవ్ రాజవంశానికి చెందిన పశుప్రేక్ష అనే రాజు పశుపతినాథ్ ఆలయాన్ని నిర్మించాడు. ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి కొన్ని చారిత్రక నమ్మకాలు ఉన్నాయి. మనం దానిని విశ్వసిస్తే, ఈ ఆలయం 13 వ శతాబ్దంలో నిర్మించబడింది. ఈ పశుపతి నాథుడి లయంలోకి , పశుపతినాథుడి దర్శనానికి హిందువులు మాత్రమే వెళ్ళగలరు. హిందువులు కానివారు ఈ ఆలయంలో ప్రవేశించడంపై నిషేధం కొనసాగుతుంది. అయితే ఆలయ బట నుంచి వీరు చూడవచ్చు. ఆలయ గర్భగుడిలో పంచముఖి శివలింగం ఉంది. ఇలాంటి విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదని చెబుతారు. హిందూ పురాణాల ప్రకారం%ౌ% పశుపతినాథ్ ఆలయ చరిత్ర వేల సంవత్సరాల నాటిది. 84 లక్షల జన్మలలో సంచరించిన తర్వాత మానవ జన్మ లభిస్తుందని నమ్ముతారు. అలాగే వ్యక్తి కర్మల ప్రకారం.. అతను మళ్ళీ మిగిలిన జన్మలను ఎత్తి ఆ జీవితాన్ని గడపవలసి ఉంటుంది. అందులో ఒకటి జంతువుల రూపంలో జననం. జంతువుల జీవితం చాలా బాధాకరమైనదని, అందుకే మానవులందరూ జంతువుగా జన్మించిన తర్వాత మోక్షాన్ని పొందాలని కోరుకుంటారు. ఈ జ్యోతిర్లింగ దర్శనం ద్వారా మనిషి మోక్షాన్ని పొందుతాడని పశుపతినాథ్ ఆలయం గురించి ఒక నమ్మకం. అయితే భక్తులు శివుని దర్శనానికి ముందు నందిని దర్శనం చేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇలా చేస్తే మృగరూపంలో పుట్టడం ఖాయమని విశ్వాసం. ఆర్య ఘాట్ నీరు ఆర్య ఘాట్ పశుపతినాథ్ ఆలయం వెలుపల ఉంది. పురాణ కాలం నుండి.. ఈ ఘాట్ నీటిని మాత్రమే ఆలయం లోపలికి తీసుకెళ్లాలనే నిబంధన ఉంది. మరే ఇతర ప్రదేశంలో నుంచి అయినా నీటిని తీసుకుని వస్తే ఆ నీటితో ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించలేరు.

## ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ధృవీకరణ పత్రం అందుకున్న నాగబాబు



కాకినాడ,జూన్ 4 (వార్తాప్రభ) : పిఠాపురం శాసన సభ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థి కొణిదల పవన్ కళ్యాణ్ గెలుపొందినట్లుగా ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని ఆయన తరఫున ఆయన సోదరుడు కొణిదల నాగబాబుకు దృవీకరణ పత్రాన్ని అందించిన పిఠాపురం రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్ సుందర్ రెడ్డి

## హ్యాట్రిక్ విజయం సాధించిన చినరాజప్ప



పెద్దాపురం,జూన్ 4 (వార్తాప్రభ) : సాధారణ ఎన్నికలు–2024లో భాగంగా పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నిమ్మకాయల చినరాజప్ప హ్యాట్రిక్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో 40,451 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి దవులూరి దొరబాబుపై విజయం సాధిం చారు. ఈ నేపథ్యంలో కాకినాడ జేఎన్టీయూ ఆడిటోరియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం కౌంటింగ్ అబ్జర్వర్ ఆల్బర్ట్ బిలంగ్, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జె.సీతారామ రావు చేతుల మీదుగా ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని(ఫాం –22) ఆయనకు అందజేశారు.

## యార్లగడ్డ వెంకట్రావు విజయ సంబరాలు



హనుమాన్ జంక్షన్,జూన్ 4 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయం సాధించడంతో ఆయనకి అభినందనలు తెలుపుతూ హనుమాన్ జంక్షన్ జర్నలిస్టులు బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఆయన గెలవడంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తూ అందరికీ స్వీట్లు పంచిపెట్టి, బాణాసంచా కాల్చిఆనందం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు.

## మాచర్లలో పిన్నెల్లి పరాజయం – టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డి ఘన విజయం



గుంటూరు,,జూన్ 4 (వార్తాప్రభ) : ఎన్నికల సమయంలో దేశమంతా మార–ుమోగిన పేరు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం. వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏకంగా ఈవీఎంను ధ్వంసం చేయడంతో ఒక్కసారిగా వార్తల్లో నిలిచారు. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో టీడీపీ తరఫున బరిలోకి దిగిన జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఘన విజయం సాధించారు. 32,324 ఓట్ల తేడాతో పిన్నెల్లిని జూలకంటి ఓడించారు. టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డికి 1,19,959 ఓట్లు రాగా పిన్నెల్లికి 88,608 ఓట్లు మాత్రమే వచ్చాయి. పిన్నెల్లిపై సుప్రీం ఆంక్షలు : ఈవీఎం ధ్వంసం కేసులో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కౌంటింగ్ అయ్యే వరకు మాచర్ల వెళ్లొద్దని, నరసరావు పేటలోనే ఉండాలని ఆదేశించింది. తనకు పిన్నెల్లి నుంచి ప్రాణ హాని ఉందంటూ టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీంతో కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేసింది.

## కాగిత కృష్ణప్రసాద్ విజయం అద్భుతం

- ఇంతటి విజయం నియోజకవర్గ చరిత్రలోనే లేదు.



పెడన,జూన్ 4 (వార్తాప్రభ) : అద్భుతం అంటే అద్భుతం కాదు నిజంగా మహా అద్భుతం.కాగిత కృష్ణ ప్రసాద్ సాధించిన విషయం మామూలు విజయం కాదు. నియోజకవర్గ చరిత్రలోనే ఇప్పటివరకు ఇలాంటి విజయం రాలేదు.రాష్ట్రవ్యాప్తంగా వీచిన సుడిగాలిలో కాగిత కృష్ణ ప్రసాద్ ఘన విజయం సాధించారు. 38వేల మెజారిటీతో కాగిత విజయం సాధించటంతో నియోజకవర్గమే ఆశ్చర్యపోయింది. కృష్ణ యూనివర్సిటీలో ఎన్నికల కౌంటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ప్రతి రౌండ్ లోను మెజారిటీ కనిపించింది.గూడూరు నుంచి కృత్తివెన్ను వరకు కాగిత విజయం అప్రతిహతంగా సాగింది. ఇది నిజంగా ఎవరు ఊహించని విజయం గా చెప్పవచ్చు. టీడీపీ కి జనసేన బీజేపీ కూడా సహకారం అందించడంతో తిరుగులేకుండా పోయింది. టిడిపి గెలవచ్చు అనుకున్నారు కానీ ఇంత మెజారిటీని వారు కూడా ఊహించలేదు. మొత్తానికి ఈ విజయం కూటమినేతలను ఆనందోత్సాహాలలో ముంచెత్తింది.

## ఇది ప్రజా విజయం : నూజివీడు ఎమ్మెల్యే పార్థసారధి.





హనుమాన్ జంక్షన్,జూన్ 4 (వార్తాప్రభ) : సార్వత్రిక ఎన్నికల్లో నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన టిడిపి కుటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి మంగళవారం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపించిన నూజివీడు నియోజక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో తన బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతక్కి వేణు, యనమదల రమేష్, యనమదుల వాసు, శంకర్, రాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కలిసొచ్చిన గోదావరి జిల్లాల సెంటిమెంట్

కాకినాడ,జూన్ 4 (వార్తాప్రభ) : ఏపీలో అధికారంలోకి రావాలంటే గోదావరి జిల్లాల్లో గెలవాలనేది ఒక సెంటిమెంట్. ఈ రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 34 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఇక్కడ మెజార్టీ సీట్లు గెలిచిన పార్టీ ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ తూర్పుగోదావరి జిల్లాలోని 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వైసీపీ 15, పశ్చిమగోదావరి జిల్లాలో 15 సీట్లు ఉండగా వైసీపీ 13 చోట్ల విజయం సాధించింది. ఉభయగోదావరి జిల్లాల్లో 34 నియోజకవర్గాలు ఉండగా 28 నియోజకవర్గాల్లో విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాలోని 34 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది.లి

**ఏయే పార్టీ ఎన్ని సీట్లు :** తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 22 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. జనసేన 11 స్థానాల్లో పోటీ చేయగా అన్ని స్థానాల్లో గెలుపొందింది. తూర్పుగోదావరి జిల్లాలో బీజేపీ పోటీచేసిన ఒకచోట విజయం సాధించింది.

**కలిసొచ్చిన పొత్తు :** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో టీడీపీ కూటమి క్లీన్‌స్వీప్ చేయడానికి జనసేనతో పొత్తు ప్రధాన కారణమని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. జనసేన రాష్ట్రంలో మొత్తం 21 స్థానాల్లో పోటీచేయగా ఉభయ గోదావరి జిల్లాల్లో 11 స్థానాల్లో పోటీచేసింది. దీంతో ఈ జిల్లాల్లో జనసేన బలంగా ఉందనేది స్పష్టమవుతోంది. ఈ రెండు జిల్లాల్లో కాపు సామాజికవర్గం ఓట్లు అధికంగా ఉంటాయి. జనసేనతో పొత్తు కారణంగా కాపుల ఓట్లు టీడీపీ బదిలీ అయినట్లు తెలుస్తోంది. మరోవైపు పవన్ కళ్యాణ్ కారణంగా యువత కూటమి వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది.

**పవన్ పోటీతో ఏకపక్షం :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచి పోటీచేయడం ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి గెలుపుపై ప్రభావం చూపించినట్లు తెలుస్తోంది. వైసీపీని గద్దె దించాలనే ఏకైక లక్ష్యంతో పొత్తు పెట్టుకోవడంతో మూడు పార్టీల మధ్య ఓట్ల బదిలీ సంపూర్ణంగా జరిగినట్లు తెలుస్తోంది.

## నిజమే గెలిచింది- కూటమే ఖుషి అయ్యింది




కృత్తివెన్ను,జూన్ 4 (వార్తాప్రభ) : 2024 సార్వత్రిక ఎన్నికల్లో పెడన నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థిత్వ పోటీకి బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులలో ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి ఉప్పాల రాముపై జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ 37,620 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. కాగిత కృష్ణ ప్రసాద్ గెలుపుతో ఉమ్మడి పార్టీల శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. నియోజకవర్గంలోని ప్రధాన సెంటర్లన్నీ ఉమ్మడి పార్టీల నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానుల హర్షాతిరేకాలతో మార్మోగిపోయాయి. స్థానిక కృత్తివెన్ను మండలంలోని ఉమ్మడి పార్టీ శ్రేణుల ఆనందానికి అవధులే లేకుండా పోయాయి. నిజమే గెలిచిందని, తాము ఈ గెలుపుని ముందే ఊహించామని, ఈ గెలుపు నిరంకుశ ప్రభుత్వానికి ఒక చెంపపెట్టు లాంటిదని, అహంకార పూరిత ధోరణిని ప్రజలు పూర్తిగా వ్యతిరేకించారని ఉమ్మడి పార్టీల నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన కాగిత కృష్ణ ప్రసాద్ కూ, మరియు రెండు లక్షలకు పైగా మెజార్టీతో ముందుకు దూసుకుపోతున్న మచిలీపట్నం పార్లమెంటు ఉమ్మడి పార్టీలు బలపరిచిన జనసేన అభ్యర్థి బాలశౌరికి అభినందనలు తెలిపి, మిఠాయిలు పంచిపెట్టారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రజలకు స్థానిక మండల ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలుతెలిపారు.

## ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును మార్చేసిన టీడీపీ కార్యకర్తలు



విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) : ఏపీలో కూటమి బంఫర్ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమైపోయింది. దీంతో టీడీపీ కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఈ క్రమంలో టీడీపీ కార్యకర్తలు విజయవాడలో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ పేరును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా మార్చారు. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్పు చేస్తూ అసెంబ్లీలో సవరణ బిల్లును గతంలో వైసీపీ సర్కార్ పాస్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో టీడీపీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అయినా వెనక్కి తగ్గని వైసీపీ సర్కార్ పేరును మార్చేసింది. తాజాగా టీడీపీ కూటమి అధికారంలోకి రావడం పక్కా అవ్వడంతో టీడీపీ శ్రేణులు ఆ పేరును మళ్లీ ఎన్టీఆర్ గా మార్పు చేశారు.

## టీడీపీలో హ్యాట్రిక్ వీరులు వీరే



అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) : ఏపీ ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించింది. 175లో ఏకంగా 166 చోట్ల విజయదుందుభి మోగించింది. మరోవైపు తెదేపా సొంతంగానే 130కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచారు. శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురంలో బెందాళం అశోక్, టెక్కలిలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి పిరియా విజయపై 35 వేలకు పైగా ఆధిక్యంతో అశోక్ గెలుపొందగా దువ్వాడ శ్రీనివాస్ (వైసీపీ )పై 32 వేలకు పైగా మెజార్టీతో అచ్చెన్నాయుడు జయకేతనం ఎగురవేశారు. హిందూపురంలో నందమూరి బాలకృష్ణ మూడో సారి గెలిచారు. వీరితో పాటు నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం), గొట్టిపాటి రవి (అద్దంకి), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్), నిమ్మల రామానాయుడు (పాలకొల్లు) హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు. మరోవైపు ఎంపీల్లో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు వరుసగా మూడోసారి గెలిచారు. వైసీపీ అభ్యర్థి పేరాడ తిలక్‌పై విజయదుందుభి మోగించారు.

**హ్యాట్రిక్ కొట్టిన బాలయ్య :** హిందూపురంలో సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఘనవిజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికపైఆయన 31,602 ఓట్లతో గెలుపొందారు. ఇది ఆయనకు హ్యాట్రిక్ విజయం. ఎన్టీ రామారావు రాజకీయాల్లో ఉన్నప్పటి నుంచే కంచుకోటగా ఉన్న హిందూపురంలో బాలకృష్ణ 2014 నుంచి విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014లో 81,543 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించిన ఆయన 2019లో 91,704 వేల ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని నమోదు చేశారు. అయితే 2019లో టీడీపీ ఓడిపోవడంతో బాలకృష్ణ ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఇప్పుడు 2024లోనూ సమీప వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికను భారీ మెజారిటీతో ఓడించి విజయకేతనం ఎగరవేశారు. దీంతో నందమూరి అభిమానులతో పాటు టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. అటు బాలయ్యకు శుభాకాంక్షలు తెలపడం కోసం భారీఎత్తున ఫ్యాన్స్, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. అక్కడ వారి సంబరాలు అంబరాన్ని అంటాయి.

## కాంగ్రెస్ ను ఆదరించిన ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు - బొర్రా కిరణ్



మైలవరం,జూన్ 4 (వార్తాప్రభ) : పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదరించిన ఓటరు మహాశయులకు ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మైలవరం అసెంబ్లీ అభ్యర్థి బొర్రా కిరణ్ మంగళవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అమెరికా న్యూ జెర్సీ సిటీ లో ఎన్ ఆర్ ఐ రాయల రమేష్, ఇండియన్ ఓవర్ సీస్ ప్రతినిధులతో కలిసి బొర్రా కిరణ్ మంగళవారం ఆన్లైన్లో మీడియాతో మాట్లాడారు.గత నెల 13న పార్లమెంటు, అసెంబ్లీ కి ఎన్నికలు జరుగగా జూన్ 4న జరిగిన కౌంటింగులో ఇండియా కూటమి భాగస్వాములైన సీపీఎం, సీపీఐ పార్టీలు మరియు ఇండియా కూటమి బలపర్చిన కూటమి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థినైన తనకు సుమారుగా నాలుగు వేల పై గా(4652) ఐదు వేల కు దగ్గరగా ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి తమ అమూల్యమైన ఓటు వేశారని తెలిపారు.అందుకు సదా రుణపడి ఉంటానని అన్నారు.ఈ ఎన్నికల్లో ధనబలంతో కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలో వైసీపీ,టీడీపీ పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టినప్పటికీ ప్రజలు నా వెంట వుండి,ఇంత మంది ఓట్లు వేసినందుకు మైలవరం ప్రజలకు మరియు అలాగే వామపక్షాలు, ఆప్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియచేశారు.రాహుల్ గాంధీ కృషి కారణంగానే ఇండియా కూటమి పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి కి గట్టి పోటీ ఇవ్వగలిగిందన్నారు.గెలుపోటములతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని, ప్రజల పక్షాన నిలబడి ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడుతామని బొర్రా కిరణ్ స్పష్టం చేశారు.

**వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన కిరణ్ :** మైలవరం ఎమ్మెల్యే గా మరోసారి విజయం సాధించిన వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు బొర్రా కిరణ్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎమ్మెల్యేగా కొండబాబు విజయం




కాకినాడ,జూన్ 4 (వార్తాప్రభ) : కాకినాడ సిటీ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి చెందిన వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు ) గెలుపొందినట్లుగా ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని అందించిన రిటర్నింగ్ అధికారి జె .వెంకటరావు .


## రాత్రి ఈ పాలు తాగితే చాలా సమస్యలు దూరం..









రాత్రుళ్ళు పాలు తాగడం మంచిది. అయితే అందులో కొన్ని పదార్థాలు కలిపి తాగితే ఎన్నో ప్రయోజనాలుంటాయి.చాలా మంది రాత్రి పూట బాగా నిద్రపోవాలనుకుంటారు. ఎందుకంటే, మానసిక ఒత్తిడి, డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. కాబట్టి, అందరూ ప్రశాంతంగా, హ్యాపీగా ఉండేందుకు ఎన్నో ట్రై చేస్తారు. అందులో ఒక గ్లాసు పాలలో కుంకుమపువ్వు, కొద్దిగా జాజికాయ పొడి కలిపి తీసుకోవడం మంచిది. ఈ పాలని తాగడం వల్ల ఏమేం లాభాలున్నాయో తెలుసుకోండి.

**యాంటీ ఆక్సిడెంట్స్..** కుంకుమపువ్వు, జాజికాయని పొడి చేసి ప్రతిరోజూ ఓ గ్లాసు పాలలో కలిపి తాగడం వల్ల మనకి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా అందుతాయి. ఇవి మన మెదడు, బాడీపై పాజిటీవ్ ఎఫెక్ట్‌ని చూపిస్తాయి. ఎందుకంటే, జాజికాయ మన బ్లడ్ షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. అలాగే, ఎముకలని బలంగా చేస్తుంది. మన జీర్ణ శక్తిని పెంచుతుంది. ముఖ్యంగా, క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

**క్యాన్సర్ దూరంగా..** పాలలో కుంకుమపువ్వులో క్రోసిటిన్, క్రోసిన్ ఉంటాయి. కాబట్టి, మన బాడీలో శరీరంలోని కణితులు ఏర్పడకుండా చేస్తాయి. క్యాన్సర్స్ సమస్యని నివారించే గుణం దీనికి ఉంది. కాబట్టి, పాలలో కుంకుమపువ్వు కలిపి తాగేవారు ప్రాణంతాక సమ–స్యలు దూరంగా ఉంటారు.

**యాక్టివ్‌గా..** జాజికాయ, కుంకుమపువ్వు కలిపిన పాలు తాగే వారికి శరీరంలో హ్యాపీ హార్మోన్స్ విడుదలవుతాయి. ఇది మీకు రాత్రుళ్ళు నిద్రపోవడానికి హెల్ప్ చేస్తాయి. మీరు మానసికంగా హ్యాపీగా ఉండేలా చేస్తుంది. పాలలో ట్రిప్టోఫాన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి మన బ్రెయిన్, బాడీని శాంతపరిచి.. మనకి హ్యాపీ ఫీలింగ్‌ని అందిస్తాయి.

**మంచి నిద్ర..** ప్రతి రాత్రి నిద్రలేమితో బాధపడేవారు కుంకుమపువ్వు కలిపిన పాలు మంచి నిద్రని అందిస్తాయి. ఇది మన థైరాయిడ్ సమస్యల్ని కంట్రోల్ చేయడానికి, ఇన్సులిన్ నిరోధకత, నిద్రలేమి, శారీరక బలహీనతని తగ్గిస్తుంది. ప్రశాంతమైన నిద్రని అందించేందుకు నాడీవ్యవస్థపై అనుకూలంగా పనిచేస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..** కుంకుమపువ్వులో రిబోఫ్లేవిన్, థయామిన్‌లు ఉన్నాయి. ఇవి మన గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. గుండె సంబంధిత సమ–స్యల్ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇది ప్రధానంగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వల్ల మన రక్తంలోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. అలాగే, ఇది గుండె ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అథెరోస్క్లెరోసిస్ పెరగకుండా చూసి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

**ఎలా తయారు చేయాలి..** ముందుగా పాలను వేడి చేసి దీనిలో కుంకుమపువ్వు రేకులు, తాజాగా తయారు చేసిన జాజికాయ పొడిని వేసి కలపాలి. రుచి కోసం ఖర్జూరాలు తురిమి బాదం పప్పు వేసి కలిపి ఎంజాయ్ చేయండి.

# వైసీపీ నేతలకు ఘోర పరాభవం.. వారసులంతా ఓటమే



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం- జనసేన- బీజేపీ కూటమి హవా కొనసాగిస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మేజిగ్ ఫిగర్‌ను దాటి అత్యధిక సీట్లను కైవసం చేసుకుంది. ఇక ఈ ఎన్నికల్లో అధికార వైఎస్సార్‌సీపీకి ఘోర పరాభవం తప్పలేదు. గత ఎన్నికల్లో 'ఒక్క ఛాన్స్ ఇవ్వండి..', 'మాట తప్పను.. మడమ తిప్పను' అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు.

**గత ఎన్నికల్లో 150 స్థానాల్లో జయకేతనం..** 175 అసెంబ్లీ స్థానాలున్న ఏపీలో వైసీపీ కేవలం సింగిల్ డిజిట్‌లో మాత్రమే ఆధిక్యంలో ఉందంటే అర్థం చేసుకోవచ్చు.. ఆ పార్టీకి ప్రజల్లో ఎంత వ్యతిరేకత వ్యక్తమవుతోందో. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాల ప్రకారం.. వైసీపీ కేవలం 9 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో ఉంది. ఇప్పటి వరకూ ఒక్కచోట కూడా ఖాతా తెరవలేదు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 150కిపైగా సీట్లు సాధించిన వైసీపీకి ఈ ఎన్నికల్లో తీవ్ర భంగాపాటనే చెప్పాలి.

**మార్చిన అభ్యర్థులంతా ఓటమే..** ఇక ఈ సారి కూడా రాష్ట్రంలో అధికారంలోకి రావాలని జగన్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందుకు అనుగుణంగా పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను కూడా మార్చారు. అయినా ఫలితం లేకపోయింది. మార్చిన అందరు అభ్యర్థులూ ఓడిపోయారు. దీంతో ఎన్నికలకు ముందు 'వై నాట్ 175' అన్న వైసీపీ నేతలు ఇప్పుడు ఎన్నికల ఫలితాలు చూసి ఒక్కసారిగా ఖంగుతింటున్నారు. ఇక వైసీపీ నేతల వారసులు అంతా ఓడిపోవడం గమనార్హం. వారితోపాటు పలువురు మంత్రులు, కీలక నేతలు సైతం ఓటమిపాలయ్యారు.

**వైసీపీ నేతల వారసుల ఓటమి..** ఈ సారి పలువురు వైసీపీ సీనియ ర్ నేతలు తమకు బదులు తమ వారసులకు సీట్లు ఇప్పించుకుని ఎన్నికల బరిలోకి దింపారు. అయితే, ఒక్కరు కూడా గెలవలేదు. వీరిలో.. తిరుపతిలో భూమన కుమారుడు అభినయ రెడ్డి, చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, బందర్‌లో పేర్నినాని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి, జీడీ నెల్లూరులో నారాయణ-స్వామి కూతురు కృపాలక్ష్మి ఉన్నారు. వీరంతా కూడా ఓటమిపాలయ్యారు.

**పెద్ది రెడ్డి మినహా మంత్రులంతా ఓటమి..** బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, బుగ్గన రాజేంద్రనాథ్, అంజాద్ బాషా, ఉషశ్రీ చరణ్, రాజన్న దొర, కొట్టు సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా, కాకాణి గోవర్ధన్ రెడ్డి, దాడిశెట్టి రాజా, అంబటి రాంబాబు, విడదల రజిని, తానేటి వనిత, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, చెల్లబోయిన వేణు, జోగి రమేశ్, ఆర్కే రోజా సహా పలువురు మంత్రులు, కీలక నేతలు ఇప్పటికే ఓడిపోయారు.

**వైసీపీకి ప్రతిపక్ష హోదా అయినా దక్కేనా?** కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ వైసీపీ కనీస స్థాయిలో కూడా కూటమికి పోటీ ఇవ్వలేకపోయింది. 'వార్ వన్ సైడ్' అన్నట్లుగా రాష్ట్రంలో దాదాపు 90 శాతం స్థానాల్లో కూటమి దుమ్ములేపింది. ఇప్పటివరకు జరిగిన అన్ని రౌండ్లలోనూ వైకాపా చతికిలపడింది. ప్రజాతీర్పు స్పష్టం కావడంతో పలుచోట్ల ఆ పార్టీ అభ్యర్థులు లెక్కింపు కేంద్రాల నుంచి ఇంటిముఖం పడుతున్నారు. ఫలితాల సరళి చూసిన తర్వాత వైసీపీకి ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో అంతకంటే తక్కువ స్థానాల్లోనే ఆ పార్టీ ఆధిక్యంలో ఉంది. వైసీపీ కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 20 స్థానాల్లో లీడ్‌లో ఉండటం గమనార్హం. ఈ పరిస్థితుల్లో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఉంటుందా? లేదా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

# భారీ మెజార్టీతో సత్యప్రభ ఘన విజయం...

- తాతాపై మనవరాలు గెలుపు
- సత్యప్రభ మెజారిటీ 37వేలు 573 ఓట్లు
- తొలి సారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్న సత్యప్రభ రాజా






**కాకినాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా ఘన విజయం సాధించారు. తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు పై 37వేలు 573 ఓట్లు మెజారిటీతో సత్యప్రభ రాజా విజయకేతనంతో ప్రత్తిపాడు నియోజవర్గంపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశారు. వరుసకు తాతా , వరుపుల సుబ్బారావుపై మనవరాలు వరుపుల సత్యప్రభ రాజా విజయం సాధించి చరిత్రలో నిలిచారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజాకు 1,01,406 ఓట్లు రాగా సమీప వైసిపి అభ్యర్థి వరుపుల సుబ్బారావుకు 63 వేల 833 ఓట్లు సాధించగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరుపుల సత్యప్రభ కు 37వేలు 573 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. ప్రత్తిపాడు "తెలుగుదేశం పార్టీ " కే పట్టం కట్టింది.. సత్యప్రభ కు సెంటిమెంట్ కలిసి వచ్చింది. ఆమె భర్త నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరం, విద్యార్థులు కు నోట్ పుస్తకాలు ఉచిత పంపిణీ, వరుపుల తమ్మరావు ఫౌండేషన్ ద్వారా సేవ కార్యక్రమాలు అందించడం ద్వారా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గాలిలో సత్యప్రభ రాజా విజయం సాధించారు. కాకినాడ జిల్లాలో సత్యప్రభ దే రికార్డు. సత్యప్రభ విజయంపై కూటమి శ్రేణులు పండగ చేసుకుంటున్నారు. సత్యప్రభ నివాసం అభినందించేందుకు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.అభినందనలతో ముంచెత్తారు. తెలుగదేశం అభ్యర్థిగా ప్రత్తిపాడు వరుపుల సత్యప్రభ రాజా, వైసీపీ అభ్యర్థిగా వరుపుల సుబ్బారావును చాలా అవలీలగా ఎదుర్కొన్నారు. గతంలో 1994లో అప్పటి ముద్రగడ పద్మనాభం 46,429 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పర్వత సుబ్బారావు కు 68,066 ఓట్లు సాధించగా 21,637 ఓట్లు మెజారిటీతో పర్వత సుబ్బారావు గెలుపొందారు. ఆ మెజార్టీ ని ఇప్పుడు మరల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా రికార్డును బద్దలు కొట్టి, అత్యధికంగా 37వేలు 573 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. ఈ గెలుపుతో తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టనున్నది.

# చంద్రబాబు, పవన్, లోకేశ్ కంగ్రాట్స్: రామ్ గోపాల్ వర్మ

- ఏపీ ఎన్నికల ఫలితాలను చూసి ప్లేటు ఫిరాయించిన ఆర్‌జీవీ
- చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లకు అభినందనలు తెలుపుతూ ట్వీట్ అప్పటివరకూ విమర్శలు గుప్పించిన ఆర్‌జీవీ ఇలా మారిపోవడంపై నెటిజన్ల ఫైర్




ఏపీ సార్వత్రిక ఎన్నికల ఫలితాలను చూసి వివాదస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ప్లేటు ఫిరాయించారు. ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ దిశగా దూసుకెళ్తున్న కూటమిని ప్రశంసించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన జనసేనా చీఫ్ పవన్ కల్యాణ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నారా లోకేశ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడులకు అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా ట్వీట్ చేశారు. కాగా, అప్పటివరకూ విమర్శలు గుప్పించిన ఆర్‌జీవీ ఇలా మారిపోవడంపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక టీడీపీ, జనసేనలను విమర్శిస్తూ గతంలో రామ్ గోపాల్ వర్మ ఎక్స్ (ట్విట్టర్) వేదిగా తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను పోలిన పాత్రలతో కొన్ని సినిమాలు కూడా తీశారాయన.

# 'ఆహా' తెరపైకి ఒకే రోజు రెండు సస్పెన్స్ థ్రిల్లర్లు!

- క్రితం నెల థియేటర్లకు వచ్చిన 'మిరల్'
- భరత్ జోడీ కట్టిన వాణి భోజన్
- థ్రిల్లర్ జోనర్లో నడిచే కథాకథనాలు
- ఈనెల 7 నుంచి స్ట్రీమింగ్




ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై సస్పెన్స్ థ్రిల్లర్లకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. అందువల్లనే ఈ జోనర్ కి సంబంధించిన కంటెంట్ ను ప్రేక్షకులకు అందించడానికి ఓటీటీ సంస్థలు ఆసక్తిని కనబరుస్తూ ఉంటాయి. అలా ఈ వారం 'ఆహా' రెండు సస్పెన్స్ థ్రిల్లర్లను బరిలోకి దింపనుంది. ఒకటి 'మిరల్' అయితే, మరొకటి '105 మినిట్స్'. ఈ రెండు సినిమాల్లో 'మిరల్' క్రితం నెలలోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భరత్ - వాణి భోజన్ జంటగా నటించిన ఈ సినిమాకి, శక్తివేల్ దర్శకత్వం వహించాడు. కీలకమైన పాత్రలో కేఎస్ రవికుమార్ కనిపించనున్నాడు. ఈ నెల 7వ తేదీన ఈ సినిమా 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది. కథలోకి వెళితే ఒక ప్రమాదం బారి నుంచి హీరో తప్పించుకున్న దగ్గర నుంచి అతనికి అదే పనిగా ఒక పీడకల వస్తూ ఉంటుంది. మానసిక పరమైన ఆ ఇబ్బంది నుంచి భర్తను తప్పించడం కోసం అతని భార్య ఒక పరిహారం చేయాలనుకుంటుంది. అప్పుడు ఏం జరుగుతుంది? ఆ తరువాత ఏమౌతుంది? అనేది కథ.

# 'ఫ్యామిలీ స్టార్' కథ అక్కడే పట్టుతప్పింది: పరుచూరి

- ఇటీవల థియేటర్లకు వచ్చిన 'ఫ్యామిలీ స్టార్'
- ఆశించిన స్థాయిలో ఆడలేకపోయిన సినిమా
- హీరో - హీరోయిన్ పాత్రలను గురించి ప్రస్తావించిన పరుచూరి
- అలాంటి సీన్స్ దెబ్బతీశాయని వ్యాఖ్య




పరశురామ్ - విజయ్ దేవరకొండ కాంబినేషన్లో 'ఫ్యామిలీ స్టార్' సినిమా రూపొందింది. దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా, అనేక అంచనాల మధ్య విడుదలైంది. అయితే ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకోలేకపోయింది. తాజాగా ఈ సినిమా కథాకథనాలను గురించి పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడారు. "సాధారణంగా హీరోను హీరోయిన్ అపార్థం చేసుకుని దూరం చేసుకునే ప్రేమకథలు ఎక్కువగా కనిపిస్తాయి. కానీ ఈ కథలో హీరో తన ఇగోతో హీరోయిన్ ను దూరం చేసుకోవడం కనిపిస్తుంది. హీరో హీరోయిన్స్ మధ్య దూరం పెరగడం .. ఎప్పుడో హీరోతో తన్నులు తిన్న వ్యక్తితో హీరోయిన్ పెళ్లి జరిపించడానికి రంగాన్ని సిద్ధం చేయడం క్లైమాక్స్ లో కనిపిస్తుంది" అని అన్నారు. "సెకండాఫ్ లో వచ్చే ఈ అంశాన్ని చూసినప్పుడు, స్క్రీన్ ప్లే నుంచి ప్రేక్షకులు జారిపోయారేమో అనిపిస్తుంది. కొన్ని చిత్రమైన సన్నివేశాలను చూస్తే, ఇద్దరి మనసులలో లేని విషయాన్ని అవసరానికి వాడుకున్నట్టుగా అనిపిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ తన బాడీ లాంగ్వేజ్ కి మించి ఫైట్ చేయడం .. పాత రోజులకి మించి చూపించిన సన్నివేశంగా కనిపిస్తుంది" అని చెప్పారు.

# గుడివాడలో వెనిగండ్ల రాము ఘనవిజయం

- 53వేల ఓట్ల మెజార్టీతో వెనిగండ్ల రాము విజయం





**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెనిగండ్ల రాముకు జైకొట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు మెజార్టీతో ఆయన్ను ఎంఎల్ఏగా గెలిపించారు. నందివాడ, గుడివాడ రూరల్, గుడ్లవల్లేరు మండలాలతో పాటు గుడివాడ పట్టణంలో సైతం ఆయనకు అప్రతిహత మెజార్టీ లభించింది. 1వ రౌండ్ నుండి 17వ రౌండ్ వరకు ఆయన ఆదిక్యత ప్రదర్శించారు. ఏ రౌండ్లోను వైసిపి అభ్యర్థి కొడాలి నాని పోటీ ఇవ్వలేకపోయారు. 2వ రౌండ్ కౌంటింగ్ ముగిసేటప్పటికీ 4వేల మెజార్టీ వెనిగండ్లకు దక్కింది. దీనితో మచిలీపట్నంలోని కౌంటింగ్ హాల్ నుండి కొడాలి నాని నిష్క్రమించారు. గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నాని అభ్యర్థిత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపించింది. దీనితో పాటు గుడివాడను అభివృద్ధి చేస్తానన్న వెనిగండ్ల రాము మాటలకు జనం పట్టం కట్టారు. వెనిగండ్ల గెలుపుతో పట్టణమంతా ప్రజలు ఉత్సాహంతో ఉరకలు వేశారు. టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

**గుడివాడలో ఓడిన కొడాలి నాని..**
వైసీపీ మాజీ మంత్రి కొడాలి నాని ఇవాళ ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో చిత్తుగా ఓటమి పాలయ్యారు. గత 20 ఏళ్లుగా గుడివాడను అప్రతిహతంగా పాలిస్తున్న కొడాలి నానికి ఈసారి ఓటర్లు భారీ షాకిచ్చారు. తొలిసారి ఆయనపై బరిలోకి దిగిన టీడీపీ ఎన్నారై అభ్యర్థి వెనిగండ్ల రామును ఏకంగా 51 వేల భారీ మెజార్టీతో గెలిపించారు. 1వ రౌండ్ నుండి 17వ రౌండ్ వరకు ఆయన ఆదిక్యత ప్రదర్శించారు. ఏ రౌండ్లోను వైసిపి అభ్యర్థి కొడాలి నాని పోటీ ఇవ్వలేకపోయారు. 2వ రౌండ్ కౌంటింగ్ ముగిసేటప్పటికీ 4వేల మెజార్టీ వెనిగండ్లకు దక్కింది. దీనితో మచిలీపట్నంలోని కౌంటింగ్ హాల్ నుండి కొడాలి నాని నిష్క్రమించారు. గుడివాళ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గత నాలుగు ఎన్నికల్లో వరుసగా గెలుస్తూ వచ్చిన కొడాలి నాని వైసీపీ ప్రభుత్వ హయాంలో తన సామాజిక వర్గానికి చెందిన విపక్ష నేత చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేష్, మరో విపక్ష పార్టీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఆయన సోదరుడు చిరంజీవిపై పలు సందర్భాలో రెచ్చిపోయారు. చంద్రబాబు, లోకేష్ పై అయితే దారుణమైన బూతులతో విరుచుకుపడ్డారు. జనాభిప్రాయంతో సంబంధం లేకుండా వైఎస్ జగన్ ను మెప్పించేందుకు పదే పదే నోటికి పని చెప్పేవారు. అదే సమయంలో గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నాని అభ్యర్థిత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపించింది. దీనితో పాటు చంద్రబాబు - పవన్ పొత్తు కారణంగా మారిన రాజకీయ పరిస్థితులు కొడాలి భారీ ఓటమికి కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో గుడివాడను అభివృద్ధి చేస్తానన్న వెనిగండ్ల రాము మాటలకు జనం పట్టం కట్టారు. వెనిగండ్ల గెలుపుతో పట్టణమంతా ప్రజలు ఉత్సాహంతో ఉరకలు వేశారు. టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలే కూటమి ని గెలిపించాయి - గరిమెళ్ల



**మైలవరం,జూన్ 4 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలే ఏపి సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయానికి కారణమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కవులూరు గ్రామానికి చెందిన గరిమెళ్ళ గోపాలరావు అన్నారు.ఎన్నికల ఫలితాల పై మంగళవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలపై వేసిన భారాలు,విచ్చలవిడితనం, అరాచక పాలన,అవినీతి, నిరంకుశ విధానాల వల్ల ప్రజాగ్రహం వ్యక్తమైందన్నారు. నాలుగోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబు నాయుడు సుభిక్ష పాలన అందిస్తారని తెలిపారు.రానున్న కాలం లో చంద్రబాబు సంక్షేమంతో పాటు అభివృద్ధి వైపు అడుగులు వేయనున్న ట్లు గోపాలరావు పేర్కొన్నారు. చంద్రబాబు పైన ఉన్న నమ్మకంతోనే రాష్ట్ర ప్రజలు ఆయనకు ఘన విజయాన్ని అందించారాని తెలిపారు.

# ఇది ప్రజల గెలుపు-కొల్లి నాగేశ్వరరావు



**జి.కొండూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** ఇది ప్రజల విజయమనీ, ఏపి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని గెలిపించా రని భారతీయ జనతా పార్టీన నాయకు లు కొల్లి నాగేశ్వరరావు అన్నారు.జి కొండూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో జరిగిన అరాచకాలను తట్టుకోలేకే ప్రజలు కూటమి కి జై కొట్టారని తెలిపారు. మైలవరం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీవిజయాన్ని కైవసం చేసుకున్న వసంత కృష్ణప్రసాద్ కి కొల్లి నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించిన ఓటరు దేవుళ్ళకు కృతజ్ఞతలు తెలిపిన బిజేపీ శ్రేణులు



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** మంగళవారం వెలువడిన ఫలితాలలో దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవ్వటం గర్వించదగ్గ విషయం అని కృష్ణాజిల్లా బాబ్జి ఎంత పార్టీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీ రాజబాబు, మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ లు తెలియజేశారు. గత 10 సంవత్సరాల నుంచి సామాన్యుడికి దగ్గరగా ఇటువంటి అవినీతి లేకుండా వేద విప్లవ్ లేకుండా సుభిక్షంగా పరిపాలన చేసినటువంటి విషయం మనందరికీ తెలిసిందే.. దానికి అనుగుణంగానే ముచ్చటకు మూడోసారి ప్రధానమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ దేశవ్యాప్తంగా భాజపాను ఆదరించినటువంటి ఓటర్ దేవుళ్ళు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. అలాగే మన రాష్ట్రంలో కూడా పరిపాలించినటువంటి జగన్మోహన్ రెడ్డి ఒక రాక్షసి పాలనందించారు, కక్షలు కార్పన్యాలతో కులాలవారీగా ప్రజలను విభజించి భయభ్రాంతులను చేసినటువంటి సంఘటనలు అనేకం దానిని ప్రజలు ఓటు అనే ఆయుధంతో తిప్పి కొట్టి 165 స్థానాలు దగ్గరగా గెలిపించటం జగన్మోహన్ రెడ్డి పట్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఉన్న వ్యతిరేకం అర్థమవుతుందని దానికి అనుగుణంగానే ప్రజలు తీర్పు ఇచ్చారని ఒక అనుభవించాలి అయినటువంటి గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా చేస్తేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనే భావనతో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో కీలకంగా ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ ముందుచూపుతో ఆలోచించి మూడు పార్టీలతో జట్టుగా ఏర్పాటు చేసే దానిలో కీలకంగా వ్యవహరించి ఏదైతే గెలిచే స్థానాలు ఉన్నాయో వాటిని తీసుకొని మోగించడంలో కీలకపాత్ర వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరీ చేత చట్టంతో మూడు పార్టీలతో ఓటమిగా ఏర్పాటు చేసి తద్వారా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు వారికి ధన్యవాదాలు.. ముఖ్యంగా కూటమిని గెలిపించినటువంటి ఓటర్ దేవుళ్ళందరికి కూడా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# జనసేన స్ట్రైక్ రేట్ 100% : పోటీ చేసిన అన్నిచోట్లా విజయం

**విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ సరికొత్త రికార్డు నమోదు చేసింది. పోటీ చేసిన అన్నిచోట్లా ఆ పార్టీ విజయం సాధించింది. పదేళ్ల రాజకీయ ప్రయాణంలో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. గతేడాది కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం గెలుపొందిన ఆ పార్టీ ఈసారి ఏకంగా పోటీ చేసిన 21 స్థానాల్లోనూ విజయం సాధించింది. తోక పార్టీ అంటూ విమర్శలు చేసిన వారికి ఈ విజయంతో గట్టి బదులిచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదంటూ మొదటినుంచీ చెప్తూ వచ్చిన జనసేనాని పవన్ కల్యాణ్ కీలక సమయంలో టీడీపీతో పొత్తు ప్రకటించారు. సీట్ల సర్దుబాటు సమయంలో ఆయన 24 స్థానాల్లో పోటీ చేస్తామని తొలుత ప్రకటించారు. తర్వాత మూడు స్థానాలు మిత్రపక్షాలకు విడిచిపెట్టారు. దీంతో కొందరు 'సీనియర్' నేతలు పవన్‌కు 'ఉచిత' సలహాలు ఇచ్చారు. ఆయనకు లేఖాస్త్రాలు సంధించారు. కానీ, వారి 'పల్లకి మోత'లకు ఎక్కడా పవన్ కల్యాణ్ తలొగ్గలేదు. వారికి సమాధానం కూడా ఇచ్చిందే లేదు. తన పనిని చేసుకుంటూ పోయారు. 21 స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అందరినీ ఒంటిచేత్తో గెలిపించుకోగలిగారు.

జనసేన

**98 శాతం కాదు.. 100 శాతం :** "గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే బరిలో నిలుపుతున్నాం. ఎక్కువ సీట్లు తీసుకుని ప్రయోగాలు చేసే బదులు, తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకెళ్లాలని నిర్ణయించాం. 98 శాతం స్ట్రైక్ రేటు ఉండేలా అభ్యర్థులను ఎంపిక చేశాం. 60, 70 స్థానాలు కావాలని కొందరు అంటున్నారు. గత ఎన్నికల్లో కనీసం 10 స్థానాలు గెలిచి ఉంటే ఎక్కువ స్థానాలు అడిగేందుకు అవకాశం ఉండేదని ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ ఓ ప్రెస్‌మీట్‌లో చెప్పారు. ఎలాంటి పొరపొచ్చాలు వచ్చినా అవన్నీ దాటుకుని టీడీపీ-జనసేన గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన చెప్పినట్లే ఆ పార్టీ అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించారు. ఈసారి జనసేన, బీజేపీ తో కలిసి బరిలోకి దిగిన తెలుగుదేశం పార్టీ కూడా సంచలన విజయాన్ని నమోదు చేసింది. 2014 ఎన్నికల్లో 102 స్థానాల్లో గెలుపొందిన ఆ పార్టీ గత ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకే పరిమితమైంది. ఈసారి 144 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ 137 స్థానాల్లో విజయం దిశగా దూసుకెళుతోంది. అటు బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేయగా 8 చోట్ల విజయం దిశగా దూసుకెళుతోంది. అదే సమయంలో 'వై నాట్ 175' అంటూ 'అతి'కి పోయిన వైసీపీ 10 సీట్లకే పరిమితమయ్యేలా ఉంది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188